వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 12, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## ప్రజావాణి ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



16లో.. కలెక్టర్ శశాంక

# వెయిటింగ్ ఫర్ లిస్ట్!



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా విద్యాశాఖ అధికారుల తీరు పలువురు ఉపాధ్యాయులను విస్మయానికి గురిచేస్తుంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రకటించినప్పటికీ జనగామ జిల్లాలో ఇంతవరకు ఉపాధ్యాయులను ప్రకటించకపోవడం గమనార్హం. ఐతే ఇందుకు కారణం ఈనెల 4న పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమమే ఆలస్యానికి కారణమని తెలుస్తోంది. సీఎంతోపాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరవుతారని ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పలువురు విద్యాశాఖ అధికారులకు పాలకుర్తి మండలంలో విధులు అప్పగించడం సైతం మరోకారణమని భావిస్తున్నారు.

జిల్లాలో ఇంకా ప్రకటించని ఉత్తమ ఉపాధ్యాయుల పేర్లు
సీఎం వల్మిడీ ప్రోగ్రాంతో ఆలస్యం
నెలరోజుల తరువాత ఇచ్చే అవకాశం..!!

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..



8లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.

## టెట్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

16లో..



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 15(శుక్రవారం) నాడు జరిగే టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, 110మంది ఇన్విజిలేటర్లు, హాల్ సూపరింటెండెంట్‌లు 30మంది, చీఫ్ సూపరింటెండెంట్‌గా 11మంది జిల్లా అధికారులు, 11మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, రూట్

## పత్తా లేని ఏఈఓ.. ఆందోళన చేపట్టిన రైతులు



16లో..

చెన్నారావుపేట, ప్రభాతవార్త :

అందుబాటులో ఉండాల్సిన ఏఈఓ పత్తాలేకుండా పోవడంతో పంట నష్టపరిహారం చెక్కుల కోసం రైతన్నలు అందోళన చేపట్టిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సోమవారం నెలకొంది.గత మార్చి నెలలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఒక ఎకరం చొప్పున రూపాయలు 10 వేలు పంట నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేసింది.

# వెయిటింగ్ ఫర్ 'లిస్ట్'..!

(మొదటి పేజీ తరువాయి..)

వల్మిడి ఏర్పాట్లలో తలమునకలై పోయిన అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ప్రకటనపట్ల దృష్టి సారించకపోవడంతో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా వెయిటింగ్‌లోపడిపోయింది. సీఎం కేసీఆర్ సైతం వల్మిడి గ్రామానికి రాకపోవడంతో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు సైతం నిరాశ చెందగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుపై ఆశలు పెట్టుకున్న ఉపాధ్యాయుల ఉత్సాహం నీరుగారినట్లయింది. వల్మిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉత్తమ ఉపాధ్యాయుల ప్రకటనకు అసలు సంబంధం లేదని, అలాంటప్పుడు పరిపాలన సౌలభ్యం కొరకు పనుల కోసం చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకుని లాభమేంటని మరికొందరు ఉపాధ్యాయులు వాదిస్తున్నారు.

**– కానరాని గురుపూజోత్సవం..!!**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబరు 5న నిర్వహించాల్సిన గురుపూజోత్సవం సైతం జిల్లాలో ఇంతవరకు నిర్వహించలేదు. ఉపాధ్యాయ స్థానం నుంచిరాష్ట్రపతి స్థాయి వరకువెళ్లిన మహనీయుడికి కనీసం నివాళులర్పించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా ఆలస్యం, గురుపూజోత్సవం నిర్వహించకపోవడం జిల్ల విద్యాశాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. సమాజాన్ని దిశా నిర్దేశం చేయాల్సిన విద్యాశాఖ వ్యవహరిస్తున్న తీరుపట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఈవిషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రామును వివరణ కోరగా అక్టోబరు 5న గురుపూజోత్సవం నిర్వహిస్తామని ఉత్తమ ఉపాధ్యాయులను సైతం అదేరోజు ప్రకటిస్తామని తెలిపారు.

# ఖమ్మం వాసి డాక్టర్ జావీద్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం వాసి డాక్టర్ జావీద్‌కు గిన్నిస్ రికార్డు దక్కింది. ఈఎస్ఎన్ పబ్లికేషన్స్, లండన్ స్కూల్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ కలిసి ప్రయత్నించి రాసిన పుస్తకానికి డాక్టర్ జావీద్ ఎడిటర్‌గా ఉన్నారు. 19.4 ఫీట్ ఎత్తు, 100100 పేజీల వరల్డ్ 2023 అనే శీర్షకతో పుస్తకాన్ని రాసినందుకు గాను ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డు దక్కింది. ఈ రికార్డుకి ప్రయత్నం చెన్నైలోని హోటల్ తుర్యాలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ డాక్టర్ రాధాకృష్ణన్ ఐఏఎస్ ఇంకా మిస్టర్స్ వరల్డ్ డాక్టర్ పారిన్ సోమని అతిథిగా పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు మాత్రమే కాకుండా డాక్టర్ జావీద్‌కు మరెన్నో మైలురాయిలు ఉన్నాయి. డాక్టర్ జావీద్‌కు 11 అంతర్జాతీయ అవార్డులు పరిశోధన రంగంలో ఉన్నాయి. ఖమ్మంకి చెందిన డాక్టర్ జావీద్ 60కి పైగా రీసెర్చ్ ఆర్టికల్స్ రాశారు. ఇవి వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయి. అంతర్జాతీయంగ మలేషియా, థాయిలాండ్, దుబాయ్, నేపాల్, ఇండోనేషియా వంటి దేశాల్లో తన సాంకేతిక ప్రసంగాలతో విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెస్సార్స్‌కి ఆధునిక సాంకేతికతలు



అయిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను పెంచారు. ఎలక్ట్రానిక్స్‌లో పరిశోధనలు చేస్తున్న ఈ యువ సైంటిస్ట్ 9 పేటెంట్స్‌ను తన సాంకేతిక ఆలోచనలతో తన జాబితాలో వేసుకున్నారు. డాక్టర్ జావీద్ అగ్రికల్చర్ హబ్‌ని స్థాపించి రైతులకు టెక్నాలజీతో వ్యవసాయం ఎలా ముందుకు తీసుకు వెళ్లాలో అని శిక్షణ ఉచితంగా అందిస్తున్నారు. ఈ సంస్థ ఎలక్ట్రానిక్ యంత్రాలను రైతులకు ఉచితంగా అందజేసి పంట దిగుబడి ఎక్కువగా ఉండేలా చూసి వారికి ఉపయోగపడుతుంది. ఈ అగ్రికల్చర్ హబ్, మన రైతే రాజు వెల్ఫేర్ సొసైటీకి సుబ ఆర్గనైజషన్ డాక్టర్ జావీద్ ఒక ఇండిపెండెంట్ స్కాలర్, మోటివేషనల్ స్పీకర్, రైటర్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే 4 పుస్తకాలను కూడా రచించి విద్యార్థులకు మార్గం సుగమనం చేశారు. డాక్టర్ జావీద్ ఎలక్ట్రానిక్స్ రంగంలో చేస్తున్న సేవను, దాని ద్వారా ఆ యంత్రాలను రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నందుకు కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ ఈయనకు గౌరవ డాక్టరేట్‌ను అందిచింది. డాక్టర్ జావీద్ తన అకాడమిక్ డాక్టరేట్‌ను మేవార్ యూనివర్సిటీ నుంచి 2020లో పొందారు. డాక్టర్ జావీద్ తల్లిదండ్రులు జయనగర్ బల్లేపల్లిలో నివాసం ఉంటున్నారు. తండ్రి ఎండి.గౌస్ ప్రొద్దుటూరు చింతకాని మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. కాగా తల్లి గృహిణి. ప్రస్తుతం డాక్టర్ జావీద్ వైద్య రంగానికి సంబంధించిన ఎంఆర్ఐ, సీటి చిత్రాలను ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రాసెస్ చేసి ముందుగానే ఎలాంటి వ్యాధుల అయినా పసిగట్టే విధంగా పరిశోధనలు చేస్తున్నారు. తాను చేసి ఈ పరిశోధనలు ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయం సాధించి మెడికల్ రంగానికి, వైద్యులు సులువుగా చికిత్స చేసేందుకు దోహద పడాలని అందరు కోరుకుంటున్నారు.

# అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

**ఖమ్మం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః**

ఆర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డేలో అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. వైరా మండలం కొండ వనమాల గ్రామంకు చెందిన దుంపల నిరోష తనకు 14సంవత్సరముల నుండి ఫిడ్స్ రావడం పనికి వెల్లిన చోట పడిపోవడం జరుగుతున్నదని, తాను సదరం క్యాంపుకు వెళ్ళడం జరిగిందని, పర్టిపికేట్ జారీ చేయబడలేదని సమర్పించిన ధరఖాస్తును తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంకు చెందిన బోడ వెంకటేష్ తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోయినారని, మతిస్దిమితం లేకుండా జీవితం గడుపుచున్నారని సదరం క్యాంపులో వందశాతం వైకల్యంతో సదరం సర్టిపికెట్ ఇ్వడం జరిగిందని, అట్టి సర్టిఫికెట్ రెన్యువల్ నిమిత్తం మీ సేవా సెంటర్‌కు వెలితే రిజెక్టు అవుతున్నదని అట్టి సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేయించి పించను మంజూరు చేయగలరని సమర్పించిన ధరఖాస్తులను జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్నుడు ఆదేశించారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ భూనిర్వాసితులు తాము సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నిమిత్తం సర్వే నెంబ 548/142, 548/95 కోల్పోయి ఉన్నామని అట్టి భూమికి సంబంధించి ల్యాండ్ లూసర్ పర్టిపికెట్ ఇప్పించగలరని సమర్పించిన ధరఖ్తాను తగు చర్య నిమిత్తం రెవిన్యూ డివిజనల్ అధికారిణి ఆదేశించారు. ఏన్కూరుమండల రాజలింగాల గ్రామంకు చెందిన బండి యాదగిరి తనకు ఫించను మంజూరు అయినదని అట్టి ఫించను తన ఖాతాలో జమ ఆదుకోవాలని సమర్పించిన ధరఖాస్తును



తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎంను, మండల అబివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మదుసూదన్‌నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా స్దాయి అధికారలు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.

# రెజోనెన్స్ విద్యార్థికి 'గవర్నర్ ప్రశంశ'

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః**

రెజోనెన్స్ శ్రీనివాసనగర్‌కు చెందిన బి యశ్వంత్ 6వ తరగతి విద్యార్ది రాజభవన్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బహుమతిని సాధించి గవర్నర్ ప్రశంసలు అందుకున్నారు. ఆర్థిక అసమానతలను నివారించటంలో నూతన విద్యావిధానం పాత్ర అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన రాజభవన్ వారు నిర్వహించిన పోటీలలో రెజోనెన్స్ శ్రీనివాసనగర్ విద్యారిదన అత్యుత్తమ ప్రతిభను కనపరచి బహుమతిని సాధించారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే రెజోనెన్స్ శ్రీనివాసనగర్ విద్యార్ది రాష్ట్ర స్తాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్ నీలిమా అభినందించారు. చదువుతో పాటే వివిద అంశాలపై తగు శిక్షనను ఇచ్చి అన్ని రంగాలలో ముందుండే విధంగా రెజోనెన్స్ స్కూల్ శ్రీనివాసగనర్‌లో అవలంబిస్తున్న విధానాలు, ప్రణాళికల మూలంగానే ఇది సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ఈ సందర్బంగా బహుమతి గెలుచుకున్న యశ్వంత్‌ను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రిన్సిపల్ సంధ్యా, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# యువజన కాంగ్రెస్ ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులుగా కొండూరి హృదయ్ కిరణ్ నియామకం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిలా అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై యువజన కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఖమ్మం మామిళ్ళగూడెంకు చెందిన కొండూరి హృదయ్ కిరణ్‌ను రాష్ట్ర ఇంచార్జ సురభి ద్వివేది ఆదేశం మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ సోమవారం అసెంబ్లీ అధ్యక్షులుగా ప్రమోట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన కొండూరి హృదయ్ కిరణ్ మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డికి, యడ్లపల్లి సంతోష్‌కి మృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ పరిధిలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# తంజావూరు విజయలక్ష్మి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వడ్డెబోయిన



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గం రోటరీ నరికి చెందిన మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించడం పట్ల మాజీ కార్పొరేటర్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు రోటరీ నగరంలోని వారి స్వగృహంలో పార్థివదేహానికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డబోయిన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్, మహిళా కాంగ్రెస్‌లో పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన విజయలక్ష్మి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సిరి చైతన్యలో తెలంగాణ భాషాదినోత్సవం వేడుక




**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ః**

త్రీ టౌన్ గుట్టలబజార్‌లో గల సిరి చైతన్య జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాన భాషా దినోత్స వాన్నిజరుపుకున్నారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ సోమయ్య అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి ప్రసేన్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్ది తెలంగాణ యాస, భాషలను రక్షించుకోవాలని తెలుగు భాష మీద అభిమానం పెంచుకోవాలని కోరారు. మరో కవి సుభాషిణి మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు ఆశయాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు ఎం రవీందర్, అధ్యాపకులు శ్రీనివాస్, రామారావు, రమేష్, శ్రీలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

# కలకలం సృష్టించిన గిరిజనుడి దారుణ హత్య..

**-పరిశీలించిన ఎస్పీ పుల్లా కరుణాకర్**

**-హంతకులకు త్వరలో పట్టుకుంటామని వెల్లడి**





**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని బయ్యారం పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఇంటిలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం..బయ్యారం పెట్రోల్ బంక్ ఎదురుగా నివాసముండే అజ్మీర నారాయణ సింగ్ అనే వ్యక్తి రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి నిద్రించాడు. అతని వద్ద కొంత నగదు, బంగారం ఉన్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో కొంతమంది గుర్తు తెలియని తన ఇంట్లో చొరబడి కట్టెలతో, కత్తితో దాడి చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు వెల్లడించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐలు నరేష్, ప్రసాద్‌లు పరిశీలించి వివరాలు సేకరించారు. రోజుమాదిరిగా ఉదయం లేవగానే తన స్వగ్రామమైన కొత్తపల్లికి రావాల్సిన నారాయణ సింగ్ రాకపోవడంతో తెలుసుకున్న ఇతరులు నారాయణ సింగ్ అన్న కుమారులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి ఇంటి తలుపులు తీసేసరికి నారాయణ సింగ్ హత్యకు గురై ఉన్నాడు. అతని శరీరంపై కత్తిపోట్లు ఉన్నాయి. కాగా దుండగులను కనుగొనేందుకు క్లూస్ టీం రంగంలోకి దిగింది. హంతకులు ఎవరూ అనేది త్వరలోనే తేలుస్తామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. కాగా నారాయణ సింగ్‌కు కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. దీంతో కొత్తపల్లిలో ఉంటున్న నారాయణ సింగ్ అన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సంఘటన స్థలం వద్దకు వారు చేరుకున్నారు. కాగా గిరిజనుడి హత్య సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆశావర్కరుల కార్యకర్తలు ముందస్తు అరెస్ట్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

ఆశావర్కర్లు కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొనేందుకు ముల్కనూర్ పరిధిలోని 15 మంది ఆశ కార్యకర్తలను ఉదయం తెల్లవారుజామున అరెస్ట్ చేసి ముల్కనూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. అరెస్టు అయిన ఆశ వర్కర్లు జ్యోతి అరుణ పుతిలి భాగ్య రజిని శ్యామల స్వరూప కల్పనా పద్మ సునీత తదితరులు అరెస్ట్ అయ్యారు.

## మండల కేంద్రంటో వివాహిత అదృశ్యం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లె గ్రామానికి చెందిన ముక్కెర వినోద అదృశ్యమయ్యారు. ముల్కనూర్ ఎస్సై సాయి బాబుకు మహిళ భర్త కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం రసూల్ పల్లె గ్రామానికి చెందిన ముక్కెర కనకయ్య వినోద దంపతులు హైదరాబాదులో నివసిస్తుండగా రసూల్ పల్లె గ్రామంలో వీరి మొదటి కుమారుడు నివసించడంతో బోనాల పండుగ సందర్భంగా తన తల్లి వినోద చిన్న కుమారుడుతో ఈనెల 5వ తేదీ రసూల్ పల్లె గ్రామానికి చేరుకోగా తిరిగి ఈనెల 9న మల్లారం జస్టాండ్ వద్ద హైదరాబాద్ ఆర్టీసీ బయలుదేరిన వినోద (45) తన భర్త దగ్గరికి హైదరాబాదుకు చేరుకోకపోగా ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో వినోద అదృశ్యానికి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలియజేశారు.

## గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం

**దుగ్గొండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో సోమవారం కామని సతీష్ స్రవంతి గృహలక్ష్మి పథకం పనులు ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నాడన్నారు. పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ పనులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కొండం రమాదేవి విజేందర్ రెడ్డి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సింగతి కార్తీక్, గంజి నాగేశ్వరరావు, భూసాని రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. జీతాలు పెంచినందుకు మూడు నెలల కాలపరిమితి రెన్యూవల్ను సంవ త్సరంనకు ప్రభుత్వం పొడిగించింది. విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు 5 లక్షల భీమా సౌకర్యం కూడా కల్పించారు. ఇందుకుగాను పాలాభిషేకం నిర్వ హించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నా రావుపేట విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు ఆస్మా, మంజుల, ఆమని, కోమల, శ్యాంసుందర్, శరత్ బాబు, బోళ్ల ఐలయ్య, డప్పు శీను తదిత రులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణుడి విగ్రహ ఊరేగింపు వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయి గూడెం గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ ఊరే గింపు వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు రోజుకో రీతిలో ఉత్స వాలు నిర్వహిం చారు. చివరి రోజు శ్రీ కృష్ణ భగవానుడిని దర్శించుకొని పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్లాయిగూడెం ఉత్స వ నిర్వాహకుడు అండ్ వరంగల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు కిరణ్ ఆచారి, ఓం ప్రకాష్ రావణాచారి, విక్ర మాచారి, శ్రీ రామోజు, బ్రహ్మాచారి, వీరయ్య, నిర్మల, పద్మ, త్రైత శ్రీ, అక్షయ, శశిరేఖ, రోహిణి, సోనియా, వేణు ప్రచారంలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అంగన్‌వాడీలకి వేతనాలు పెంపుదల చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున్‌రావు**



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్11,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్దానిక తాహశీల్దార్ కార్యలయం ఎదుట సోమవారం నాడు అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యల పరిష్కరం కోరుతూ నిరవధిక సమ్మె కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లాకార్యదర్శి తోట మల్లిఖార్జున్‌రావు హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయింది అని బాలింతలు దగ్గర నుండి చిన్నారుల సంరక్షణ కార్యక్రమాలు చేపడుతూ వారు నిరంతరం శ్రమిస్తుంటే వారి శ్రమకి తగిన ఫలితం రావడం లేదని ఐసిడిఎస్ ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్న సమస్యలు మాత్రం పరిష్కారంకి లేదన్నారు. లేని పక్షంలో సమ్మెను తీవ్రతరం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోపాటు అంగన్‌వాడి కార్యకర్తలపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తం అని అంగన్‌వాడీల డిమాండ్‌లు నెరవేర్చేవరకు కమ్యూనిస్టు పార్టీల అనుబంధ కార్మిక సంఘాలైన ఎఐటియూసి, సిఐటియుల ద్వారా మరిన్ని కార్యక్రమాలకి రూపకల్పన చేసి దశలవారి ఉద్యమాలకి శ్రీకారం చూట్టి అంగన్‌వాడిలకి అండగా ఉంటాం అన్నారు ఈకార్యక్రమంలో బివివి కృష్ణకుమారి, మీనాకుమారి, కె.సమ్మక్క, అరుణ, ఎస్.పార్వతీ, ప్రేమపావని, పి.రత్నకుమారి తదితరులు పాల్గోన్నారు.

## నేతకాని సమస్యల పరిష్కరించాలి

**లక్ష పోస్ట్‌కార్డ్‌ల ఉద్యమం చేపట్టిన జాడి ఈశ్వర్**



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్11,ప్రభాతవార్త:**

ఏజేన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్న నేతకాని కులస్తులు సమస్య లను పరిష్కరించాలని నేతకాని సంఘం రాష్ట్రప్రదాన కార్యదర్శి జాడి ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఏజెన్సిలో నివసించే నేతకానిలకి గిరిజనులతో సమానంగా హక్కులు కల్పించాలని అలాగే రాజదాని స్దలం కేటాయించి కుల భవనం చేపట్టాలన్నారు వీటితో పాటు ఇతర డిమాండ్లతో కూడిన సమస్యలు ముఖ్యమంత్రి కేసిఆర్ తెలిసే విధంగా లక్ష పోస్టకార్డ్‌ల ఉద్యమం చేపట్టడం జరిగింది అన్నారు అందులో భాగంగా ఈరోజు ఈకార్యక్రమానికి శ్రీకారం చూట్టడం జరిగింది అని ఒక్క వెంకటాపురం మండలం నుండే వెయ్యి పోస్టుకార్డ్‌లు పంపాం అని ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నలబైవేల కార్డ్‌లు సిద్దం చేశాం అని అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతకాని కులస్దులు ఈకార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు

# మరదలు మోజులో పడి భార్యను హతమార్చిన భర్త

**-అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సిఐ వేణుచందర్**



**గణపురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మరదలు మోజులో పడి భార్యను హత మార్చిన సంఘటన గణపురం మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..గొల్లపల్లి గ్రామానికి చెందిన జక్కుల శారధ ఏప్రిల్ 24న ఇంట్లో అనుమానస్పదంగా చనిపోయింది. శారధ తండ్రి ఐలయ్య ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో శారధ భర్త జక్కుల కుమారు సోమవారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తనభార్య గర్భిణీగా ఉన్న సమయంలో తన మరదలు ఇంటికి రాగా తనతో అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకొని తానే తన భార్యని చంపానని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. భార్యకు అనారోగ్యం కారణంగా చనిపోయిందని సృష్టించానని, నేరస్థుడు నేరాన్ని ఒప్పుకున్నందున చిట్యాల సిఐ వేణుచందర్ తెలిపి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు సిఐ తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐ మచ్చ సాంభమూర్తి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించి ఆర్థిక సహ యం అందజేశారు. మండలంలోని జడలపేట గ్రామానికి చెందిన మాజీ రైతు మండల సమన్వయ కమిటీ అధ్యక్షుడు నల్ల సమ్మిరెడ్డి సంవత్సరీకానికి, పాకాల వెంకటమ్మ మండల కేంద్రంలోని శృంగారపు లక్ష్మీ, కట్కూరి సాం ్యయ్య, జూపాక రమేష్, చిలువేరు సరిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఇటీవల పిడుగుపాటుతో గాయపడిన ఆరేపల్లి సమ్మయ్య భార్య కొమురమ్మను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని సూపరిండెంట్‌కు సూచనలు చేశారు. పక్షవాతంతో బాధపడుతున్న కోడెల రాజయ్యను పరామర్శించి ధైర్యాన్నిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, పాంద్రాల వీరస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం

**-పిచ్చి మొక్కలతో కనిపిస్తున్న**
**పట్టించుకోని వైనం**

**గణపురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. మండలంలోని ప్రజలు తమ పనుల కోసం కార్యాలయానికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో విషపూరితమైన దోమలతో జ్వరాల భారినపడి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలోని ప్రజలకే పరిశుభ్రత పాటించాలని చెప్పే అధికారులే కార్యాలయాన్ని అపరిశుభ్రంగా ఉంచడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా పరిషత్ కార్యాలయాన్ని పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## అటవీ అమరుల త్యాగాలు వెలకట్ట లేనివి..

**-అటవీశాఖ మహదేవపూర్ ఎఫ్‌డిఓ వజ్రారెడ్డి**
**-ఘనంగా అటవీ అమరుల సంస్మరణ వేడుకలు**



**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

అటవీశాఖ అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివని అటవీశాఖ మహదేవపూర్ ఎఫ్.డి.ఓ వజ్రారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ అటవీ శాఖ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అటవీశాఖ కాటారం కాంప్లెక్స్‌లో ఎఫ్‌డిఓ వజ్రారెడ్డి ఆధ్వర్యంలో మౌనం పాటించారు. అదేవిధంగా వారి త్యాగాలను స్మరించుకొని అటవీ రక్షణ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం ఇంచార్జ్ రేంజ్ అధికారి వి.మధుబాబు, డిప్యూటీ రేంజర్లు హరిప్రియ, హుస్సేన్, సెక్షన్ అధికారులు లక్ష్మణ్ రావు, సుమన్, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి చేయూత

**గణపురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

చిన్ననాటి స్నేహితునికి 1982, 10వ తరగతి విద్యార్థులు చేయూతనందించారు. గణపురం మండలకేంద్ర సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన, కొత్తపల్లి రాజేందర్ అనారోగ్యంతో ఉండగా సహచర మిత్రుడు పోరెడ్డి సుధాకర్ రెడ్డి రూ.10వేలను అందజేశారు. రాజేందర్ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పదివేల చొప్పున సుధాకర్ రెడ్డి అందజేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎండి గౌస్ పాషా, అల్లం వేణుగోపాల్, బస్సా శివశంకర్, ప్రభాకర్ రావు, సంపత్ రావు, భద్రయ్య, బుచ్చిరెడ్డి, బొద్దుల రమేష్, పి.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**-కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీ కృష్ణ**



**చిట్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమానికి జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను కలిసి పార్టీ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..మహిళా ఉద్యోగులను సైతం ముందస్తు అరెస్ట్‌లను చేసి స్టేషన్‌లకు తరలించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎంపిటీసీ డబ్బేటా అనిల్, నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా కిష్టయ్య

**చిట్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మండలకేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు దొడ్డి కిష్టయ్య నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, టిపిసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించి, తనను జిల్లా అధికార పార్టీ ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్య నారాయణ రావుకు, జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






## అందే కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ

**మహాముత్తారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మండలంలోని బోర్లగూడెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్దపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అందె భాస్కర్ చారి తండ్రి అందె నారాయణ శనివారం మరణించగా వారి కుటుంబాన్ని టిడిపి మంథని నియోజకవర్గ ఇంచార్జ మాదాడి శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరామర్శించి ఓదార్చారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారితో పాటు టిడిపి పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండే రాజయ్య, మహదేవపూర్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాజబాబు తదితరులు ఉన్నారు.

## బూసా లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత

**కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



బూసా లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ కుమారున్ని ఆదర్శంగా తీసుకొని మండలంలోని విలాసాగర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని మరమ్మతులు చేయించినట్లు సోమవారం తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పేదరికపు వృద్ధుల సర్వే చేసి పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి, వృద్ధులకు బట్టలను పంపిణీ చేసినట్లు బూసా ప్రదీప్ శ్రావణి దంపతులు తెలిపారు. ఈకార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త దేవి, లక్ష్మీ, నరసయ్య, సర్పంచ్ రమాదేవి-నరసింగ రావు, ఎంపిపి పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, గోలి మహేందర్, ఉపాధ్యాయురాలు శాంతి, లతా, పోరండ్ల ప్రవీణ్ కుమార్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి**

**చిట్యాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 9ఏండ్లలో చేసింది ఏమి లేదని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే కూరుకు పోయాయని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్తితుల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం పెరిగిపోయి యువత రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ప్రజలు గ్రహించి కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని కోరారు.

## ప్రమాదవశాత్తు ఆవు మృతి

**మహాముత్తారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని కోనంపేట గ్రామానికి చెందిన తడండ్ల కృష్ణమూర్తి ఆవు సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.20వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని అధికారులను వేడుకున్నాడు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి



రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త
రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్ల ఎల్లగౌడ్ తల్లి అనసూర్య, బురాన్‌పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల యాకయ్య, మైలారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బేట వెంకటయ్య, మండల కేంద్రంలో నాగుల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, పోగులకొండ వేణు, సర్పంచులు కర్ర నరితరవీందర్ రెడ్డి, సూదుల దేవేందర్, లేతాకుల సుమతియాదవ రెడ్డి, ఎంపీటీసీ ఐత రాంచందర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఆశ్రఫ్ పాషా, ఎల్లస్వామి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ వీసీ అసమర్థ పాలనపై విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో చార్జ్‌షీట్ విడుదల

**- నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్‌కుపిలుపు**



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :
కేయూ వీసీ తాటికొండ రమేష్ అసమర్థ పాలనపై కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం చార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈసందర్భంగా నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్‌కు స్టూడెంట్‌జేఏసీ నేతల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా దీక్ష చేపట్టిన విద్యార్థులకు మద్దతుగా బీజేపీ ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడుతూ నాడు ఉద్యమాలు చేసి తెలంగాణ తెచ్చిన పోరాటాల గడ్డ అయిన కేయూ యూనివ ర్శిటిని అసమర్థులను యూనివర్సిటీలలో వీసీ లుగా పెట్టి ప్రైవేటు యూనివర్సిటీలను కాపా డుతూ ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల మీద దాడి చేయించిన కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లను తప్పించి విద్యార్థుల వైపు ఉంటారో అవినీతికి పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్న అధికారుల వైపు ఉంటారో తేల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ నాడు విద్యార్థుల పోరాటాన్ని గుర్తించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు కూడా విద్యార్థులు ఎన్నో ఉద్యమాలు చేసినా కేసులు పెట్టారు కానీ విద్యార్థులను ఈరకంగా దాడి చేయించిన పరిస్థితులు చూడలేదన్నారు. దీక్ష కార్యక్రమంలో మద్దతుగా రిటైర్డ్ ప్రొ. కూరపాటి వెంకట నారాయణ, బీజేపీ నాయకులు మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రావుపద్మ, చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, కుసుమ సతీష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కారయదర్శి కూచన రవళి పాల్గొనగా దీక్షలో కేయూ విద్యార్థి జేఏసీ నేతలు డా.మంద వీరస్వామి, వలి ఉల్లాఖాద్రి, ఏఐవైఎఫ్ తిరుపతి యాదవ్, మేడ రంజిత్‌కుమార్, విజయ్‌కన్నా, నిమ్మల రాజేష్, రాజునాయక్, బి.నరసింహారావు, వెంకట్‌రెడ్డి, పాషా, మధు, వంశీ, శివాజీ క్రాంతి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్



రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త
మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లకావత్ సమ్మక్క భాస్కర్, గ్రామ వార్డ్‌మెంబర్లు బానోతు హెస్సెన్, లకావత్ సునీత, లకావత్ లలిత, లకావత్ తేజ, లకావత్ దేవేందర్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు మేకల కుమార్, మండల పార్టీ నాయకులు ఒరుగంటి వెంకన్న, వల్లభ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిపిసిసి సభ్యురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారిని ఆమె కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## మల్యాలలో అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

మల్యాల, ప్రభాత వార్త:
రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మల్యాల మండల కేంద్రంలో సోమవారం అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సంధ్బంగా బ్లాక్ చౌరస్తా వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు దీక్ష శిబిరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు పర్మనెంట్ చేసి, కనీస వేతనం 26వేలు అందజేసి ఉద్యోగ భద్రత ఇతర సదుపాయలన్నింటిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు కటకం రజిత, శోభారాణి, మమతతో పాటు నాయకులు పాల్గొన్నారు.

**- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు..**

కాగా దీక్ష శిబిరాన్ని మల్యాల కాంగ్రెస్ నాయకులు సందర్శించి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, ఎస్‌సి సెల్ నాయకులు శనిగరపు తిరుపతి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటకం వినయ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన జర్నలిస్టులు



రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త
రాయపర్తి మండలానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సోమవారం హనుమకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసిన సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మండల నాయకులు బారాస మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహా నాయక్, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావుల సమక్షంలో కలిపి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కిరణ్ కుమార్, అశోక్, గారె సందీప్, అయిత మల్లేష్, ఐత లక్ష్మణ్, ఎండి ఇబ్రహీం, ఎండి సైదులు, అనిల్, రాజేందర్, వేణు, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలి

**-లంబాడీ జానవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సోములు నాయక్**

రాయపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త
పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో గీతం యూనివర్సిటీ హైదరాబాద్ క్రిస్టాలో గ్రాఫి ఇన్ ఇండియా వారి సౌజన్యంతో ఈ నెల 15వ తారీఖున టిటిడబ్ల్యూయుఆర్‌జెసి గర్ల్స్ నందు ప్రొఫెసర్ గుండ్ల రాంబాబు, డా.నరేష్ కుమార్ కట్టారిలు నిర్వహించు సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమంలో 7 8 9 10 తరగతికి చెందిన ట్రైబల్ ఎస్ టికి చెందిన విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లంబాడీ జానా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య స్వాములు నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన సైన్స్ ఉపయోగాలు, భవిష్యత్తులో సైన్స్ ప్రాధాన్యతపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి 5000, 3000, 2000 ఇలా సుమారు 50 వేల రూపాయలు విజేతలకు అందజేయడం జరుగుతుందని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ ఫోన్ నెంబర్లకు 7013602236, 9963 586737 సంప్రదించాలని కోరారు.

## నూతన అధ్యక్షులను సన్మానించిన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:
హుజురాబాద్ నియోజకవర్గంలో సోమవారం నూతనంగా ఎన్నికైన పలు మండలాల అధ్యక్షులను కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మండల అధ్యక్షులు పుల్లూరి సదానందం, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్, వీణవక మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాట్లాడుతూ.... మా ఎన్నికకు సహకరించిన పిసిసి తెలంగాణ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డికి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మకర్ రెడ్డికి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి కి అదే విధంగా మాకు సహకరించిన మండల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులకు మా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో హుజురాబాద్ గెలుపు కోసం అందరిని కలుపుకుని పనిచేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాఫీ

**-బానోతు లక్ష్మణ్ నాయక్**

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాఫీ అందిస్తామని నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.ఏఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మండలానికి చెందిన రాములు నాయక్ తండలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టి బానోతు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు కుటుంబాలలో చిరునవ్వు చూసే విదంగా 2 లక్షల రుణమాఫీ అందిస్తామని కౌలు రైతులకు ఎకరాకు 15 వేల పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పేరుతో ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడమే కాక వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి ఎత్తివేసి పోడు లావని హక్కు పత్రాలను అందిస్తామని గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు ఉచిత కరెంటుతో పాటు రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి ఉందని తప్పకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం పని చేయాలని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ



నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాములు నాయక్ తండా అధ్యక్షులు మాత్రు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర శోభన్ బాబు, మండల యూత్ అధ్యక్షులు అశోక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సతీష్, నర్సింహా, ప్రసాద్, నాగరాజు, యాకుబ్, వినోద్, సుమన్, మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న టీచర్ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న టీచర్ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని ఎస్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ అన్నారు. సోమవారం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 5089 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదన్నారు.ఎంతో మంది యువతీ యువకులకు టెట్‌కి అర్హత సాధించి నిరుద్యోగంతో బాధపడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో



ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం మొక్కు భాడిగా భర్తీ చేయడంతో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరుగుతుందని అని అన్నారు. పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పూర్తి స్థాయిలో భర్తీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తుంది అన్నారు.తక్షణమే డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయని యెడల ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు మంద శివ, ఎన్ఎస్‌యుఐ సంతోష్, భరత్, గుగులోత్ సందీప్, విష్ణు, భూక్యా గణేష్, దావిద్, సల్మాన్, కార్తీక్, సాత్విక్, బానిత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యాబోధనకై ఉన్నతిపై శిక్షణ



నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

విద్యార్థులకు గుణాత్మక విద్యాబోధన చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణా ఏర్పాటు చేయడం జరిగిందని మండల నోడల్ అధికారి శిక్షణా కోర్స్ డైరెక్టర్ కొర్ర సారయ్య అన్నారు.మండలంలోని మహేశ్వరం శివారులోని శివాణి పబ్లిక్ స్కూల్ నందు సోమవారం మూడో దశ ఉన్నతి పై గణిత,తెలుగు ఉపాధ్యా యులకు శిక్షణా కార్యక్రమాన్ని కొర్ర సారయ్య ప్రారంభించి మాట్లాడారు.ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి నుండి 9వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులలో కనీస సామార్థ్యాలు రావడానికి ఉన్నతి శిక్షణా దోహద పడుతుందన్నారు.ప్రతీ తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. అభ్యాసన అభివృద్ధి పెంపొందించుటకు శిక్షణను ఉపయోగిం చుకోవాలన్నారు.మూడు రోజుల పాటు కొనసాగుతుందని, బోధన లో మేలుకువలు తెలుపడం జరుగుతుందా న్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ దారవతు మంగ్య, పాఠశాల కరస్పాండెంట్ కంభం పాటి ప్రతాప్, అర్పీలు ఎండి అజీజ్, గుండు రవి, సిహెచ్ శ్రీనివాస్, విటోభా, లోకేశన్వర్ రావు, కనుకయ్య, బొజ్జ ప్రభు, ల్యాద లింగమూర్తి, ఆనంద మోహన్‌లు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి



దుగ్గొండి, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవర్చుకోవాలని వికాస డిపి మంజుల అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం చైతన్య పురుషుల పొదుపు సంఘం సోమవారం నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలలో సంపాందించిన సంపాతనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చా న్నారు. ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు అనుమాండ్ల ఈశ్వర్ రెడ్డి, నిరంజన్ , కునూర్ సతీష్ కుమార్, గణపతి, చంద్రమోహన్, కొలిపాక రమేష్, కూచన రాజేందర్, విగ్నేష్, రాజేంద్రప్రసాద్, మదన్ మోహన్, చంద్రమోహన్, గణకులు దండు కరుణాకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దాతల చేయుత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబానికి దాతలు చేయూత అందించారు.గ్రామానికి చెందిన పొన్నాల ఎల్లమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి సహాయం అందిం చాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు.ఈ మేరకు గ్రామీణ వైద్యుడు కత్తి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. దాతలు ఇచ్చినటువంటి 25 కేజీల బియ్యం, 20 వేల రూపాయలు నగదు వారి కుటుంబానికి సోమవారం అందించి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్, అలవాల శ్రీనివాస్, సాగర్, మేడి అన్వేష్ గౌడ్, బొక్కల శంకర్, జాటోతు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగపరుచుకోవాలి



నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

బ్యాంకు సేవలను వి ని యో గా గ్ దా ం్ ు ల ు సద్వినియోగపరుచుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సి ప్రేమ్ కుమార్ సూచించారు.మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో బ్యాంకు మేనేజర్ జనార్ధన్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బ్యాంకుకు సంబంధించిన పథకాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి,ప్రధానమంత్రి సురక్ష యోజన హోటల్ పెన్షన్ యోజన,జనరల్ జీవిత భీమాపై అవగాహన కల్పించడంతోపాటు రైతు రుణమాఫీ,బంగారపు ఆభరణాలపై రుణ సదుపాయం గురించి వివరించారు.ముఖ్యంగా సైబర్ నేరాలతో జరిగే సంఘటనలపై జాగ్రత్తలు తీసుకునే విషయాలను ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.అనంతరం రాజమహేంద్రవరం కళాకారులు విభూతి బ్రదర్స్ చేసిన ఇంద్రజాల మహేంద్రజాలం కళాజాత కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ ప్రకాష్, స్థానిక సర్పంచ్ సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీలు సమ్మెలోకి వెళ్లట్లేదు

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



అంగన్వాడీలు సమ్మెలోకి వెళ్లట్లేదని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.సోమవారం నుండి జరిగే అంగన్వాడీల సమ్మెలో నర్సంపేట ప్రాజెక్టు నుండి ఏ ఒక్క అంగన్వాడీ టీచర్ సమ్మెలో పాల్గొనడం లేదని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్ మరియు ఆయా సమ్మెలోకి వెళ్లడం లేదని తెలుపుతూ నర్సంపేట ఏసీడీపీఓ విద్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో వేతనాలు పొందుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక 6 వేల రూపాయలు ఉన్న వేతనాన్ని 13,600 రూపాయలకు పెంచిన ఘనత కేసీఆర్‌కే ఉందని అంగన్వాడీ వర్కర్ అనే పదాన్ని తీసేసీ టీచరుగా నామకరణ చేసి గౌరవాన్ని కల్పించారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పెరిగిన పిఆర్‌సిని అమలు చేశారని గతంలో చనిపోయేంతవరకు అంగన్వాడీ టీచర్ విదులు నిర్వహించాలని ఉండేది కేంద్ర ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ టీచర్‌కు ఎలాంటి బెనిఫిట్ లేకుండా రిటైర్మెంట్ కల్పించాలని ఉత్తర్వులు జారీ చేసిందని కానీ కేసీఆర్ ప్రభుత్వం టీచర్‌కి లక్ష రూపాయలు, ఆయాకి 50 వేల రూపాయలు బెనిఫిట్స్ కల్పించి పెన్షన్ సౌకర్యాన్ని కల్పించారని అన్నారు.కొన్ని సంఘాలు వ్యక్తిగత అవసరాలను ఒంటెద్దు పోకడలతో అంగన్వాడీ విచ్చిన్నం చేసే కుట్ర చేస్తున్నారని అందులో ఎవరు మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రదాన కార్యదర్శి బత్తిని శిరీష, నాయకులు రమ, వాణి, పద్మ, ఉమాదేవి, సునీత, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారానే రైతులకు నష్టపరిహారం చెక్కులను అందించాలి



నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

గ్రామ సభల ద్వారానే నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులు అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి శ్రేణులు రాస్తారోకో నిర్వహించి అనంతరం తాసీల్దార్ బి రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం ఏప్రిల్ మే నెలలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో అధికార పార్టీ నాయకులు అధికారులను ఒత్తిడి చేసి తమ పార్టీ కార్యకర్తలకు నష్టపరిహారం చెక్కులు వచ్చే విధంగా చూశారని ఆయన దుయ్యబట్టారు.గ్రామాలలో నష్టపోయిన రైతుల ఎంపిక లిస్టులకు సంబంధించి గ్రామ సభ నిర్వహించి అసలైన రైతులను గుర్తించి వెంటనే నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి అవకతవకలకు పాల్పడిన అధికార పార్టీ నాయకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులకు అండగా బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్టీ మండల ప్రదాన కార్యదర్శిలు బోట్ల పవన్, వల్ల రమేష్, ఉపాధ్యక్షులు వేముల రాజు, సీనియర్ కామెర పాపయ్య, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొయ్యాడ కుమార స్వామి, భిక్షపతి, లక్ష్మి, బోళ్ల నారాయణ, రాజశేఖర్, నాగరాజు, దయాకర్, సమ్మయ్య, ప్రభాకర్, రాజు, వీరస్వామి, సమ్మయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.త

# మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలి

**◆ధర్నా, రాస్తారోకో చేసిన గ్రామ ప్రజల్ము,జేఏసీ ఆధ్వర్యంలో భారీగా తరలిన జనం ◆ఇచ్చిన హామీని విస్మరించడం బాధాకరం ◆మండలం ఇవ్వకుంటే మూకుమ్మడి రాజీనామాలు ◆సర్పంచ్ చంద కుమార స్వామి, ఎంపీటీసీ ప్రభాకర్ ◆మండలం ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ◆మండల సాధన సమితి జేపీసీ అధ్యక్షులు గోల్కొండ రాజు**



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** మల్లంపల్లిని మండలంగా వెంటనే ప్రకటించాలని జేపీసీ ఆధ్వర్యంలో మల్లంపల్లి లో సోమవారం జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మల్లంపల్లి మండల పరిధిలో 10 గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు పెద్ద ఎత్తున నాయకులు సుమారు వెయ్యి మంది కార్యక్రమానికి హాజరై మొదటగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేపీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని పార్టీల ఎజెండా మల్లంపల్లి మండలం కావాలని అన్నారు. 15 వేలకు పైగా ఓట్లు, 30 వేల పైగా జనాభా కలిగి, అన్ని రకాల అర్హతలు కలిగి ఉందని ఆయన తెలిపారు. మల్లంపల్లి నుండి వేలాది కోట్ల రూపాయల ఎర్రమట్టి మైనింగ్ రూపంలో ప్రభుత్వానికి తరలి వెళుతుందని పేర్కొన్నారు. మల్లంపల్లి గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి మాట్లాడుతూ మల్లంపల్లి ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు మండలంగా ప్రకటించాలని తెలిపారు. 2018 లో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం కేసిఆర్, కేటిఆర్‌లు, దయాకర్ రావు, పల్ల రాజేశ్వర్ రెడ్డిల చొరవ చూపి మండలంగా ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మల్లంపల్లిని మండలంగా ప్రకటించకపోతే పది మంది సర్పంచులు రాజీనామాలు చేసి ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో సిఎం కేసిఆర్ ములుగు ఆశీర్వద సభలో మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మరిచారని తెలిపారు. హామీ ఇచ్చి నెరవేర్చకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా మండలం ఇవ్వాలని లేనట్లయితే వార్డు మెంబర్ల నుండి ఎంపీటీసీల వరకు రాజీనామాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచులు చంద కుమార స్వామి, భూక్య అనూష రాము, తిరుపతి, పాపా నాయక్, చందన యాకుబ్, అమర్ సింగ్, కల్పన రూప్ సింగ్, గోల్కొండ శైలజ సురేష్, సాంబయ్య, రాములు, ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, శ్రీనివాస్, లాలు, బూర విజయలక్ష్మి, భూక్య అమృతమ్మ, మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, గౌరవ అధ్యక్షులు ల్యాద శ్యాం రావు, నారోజు హరినాథ్, గుండెబోయిన చంద్రయ్య, దండిగా వెంకన్న, జేపీసీ కమిటీ, రైతులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నమ్మిన యువతను నట్టేట ముంచిన కేసీఆర్

**కాంగ్రేస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు యువజన కాంగ్రేస్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** నా జీవితం ప్రజా సేవకే అంకితమని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్య దర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో సోమవారం జరిగిన యువజన కాంగ్రేస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని, గడిచిన 9 ఏళ్లలో ఉద్యోగాల భర్తీ విషయంలో పదే పదే మోసం చేస్తూ వచ్చారని, ప్రస్తుతం రాష్ట్రంలో 1.92 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిస్వాల్ కమిటీ తెలిపి ందని అన్నారు. కరోనా సమయంలో ప్రజలు తినడానికి తిండి లేక అలమటిస్తున్న పేద ప్రజల ఆకలి తీర్చడానికి నా ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజల ఆకలి తీర్చానని ఆమె తెలిపారు. నాకు ఉన్న రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయని నమ్మిన యువతను సిఎం కేసిఆర్ నట్టేట ముంచినారని ఆమె ఆవేదన చెందారు. నీళ్ల, నిధులు, నియామకాల నినాదంతో ప్రత్యేక ప్రజాదారణను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నేతలు నాపై అనుచిత వ్యాఖ్యలు ఏస్తున్నారని, ఇది సరికాదని ఆమె అన్నారు. 16 ఏండ్ల వయస్సులోనే ప్రజల కోసం అడవి బాట పట్టిన తాను ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయలేదని, ఇప్పుడు తనకున్న జీవితం బోనస్ మాత్రమేనని తెలిపారు. ములుగు నియోజకవర్గ ప్రజల కోసం నిత ్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని సీతక్క అన్నారు. కాగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన 50 మంది, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన 20 మంది సీతక్క సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, జిల్లా నాయకులు సూర్య నారాయణ, బండి శ్రీనివాస్, యూత్ కాం గ్రేస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఈర్ల చిరంజీవితో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13న కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు





**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 13న ఫౌండేషన్ కమిటీ ఎంపిక చేయబడిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్యలు తెలిపారు. నవ సమాజ నిర్మాతలను, ఉత్తమ పౌరులను తయారు చేసే ఉపాధ్యాయులకు సముచిత గౌరవం ఇవ్వాలనే సంకల్పంతో ఈ సంవత్సరం జిల్లా పరిధిలో ఉత్తమ సేవలందిస్తున్న 50 మంది ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ వెంకన్న, డీఈఓ జి. పాణినిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు వివరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు బుధవారం మధ్యాహ్నం 1 గంటకు హాజరుకావాలని వారు కోరారు.

# ములుగు వార్త

## జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు

**బతుకమ్మలు,కోలాట నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు**

**కేసీఆర్ ప్రజా సంక్షేమ పధకాలే నాగ జ్యోతి గెలుపు**

**ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మొదటి సారి స్వగ్రామైన ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చేరుకున్న కాకులమర్రి లక్ష్మీ నర్సి ంహారావు (లక్ష్మణ్‌బాబు)కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలతో, కోటాల నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ కళాకారుల నృత్యాలతో, డప్పు చప్పులతో ర్యాలీ ప్రదర్శనగా కొనసాగారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ కార్యకర్తలను పలకరిస్తూ సందడి చేశారు. అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని లక్ష్మణ్‌బాబు సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా అర్హులైన అంగన్‌వాడీలందరికీ గృహలక్ష్మీ పథకం ద్వారా విడతలవారిగా ఇండ్లు ఇప్పిస్తామని చెప్పారు. వైజంక్షన్‌ను హనుమాన్ జంక్షన్‌గా మార్చి 25 అడుగుల ఎత్తైన విగ్రహ ఏర్పాటుకు పుర ప్రముఖలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. బస్టాండ్ సెంటర్‌నందు గల తెలంగాణతల్లి విగ్రహానికి, అమర వీరుల స్థూపానికి, అంబేద్కర్ విగ్రహానికి జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగజ్యోతితో కలిసి లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే బడే నాగజ్యోతి గెలుపుకు సుముఖమని ఆయన అన్నారు. అనంతరం జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే అ భ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడి ఎంపికతో కార్యక్తలల్లో, నాయకుల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయని, ఇదే జోష్ ప్రదర్శిస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి ఒక్కరం పాటు పడాలని ఆమె అన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ అంతంటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, వలీబాబా, పీఎసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, దుర్గం రమణయ్య, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కూనూరు అశోక్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, జెడ్పిటీసీ కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, అజ్మత్ ఖాన్, తాహెర్‌పాషా, ఈసం స్వరూప, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తాడూరి రఘు, గండెపెల్లి నర్స య్య, మెరుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో పకడ్బందీ చర్యలు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

మరికొన్ని నెలల్లో రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా చెక్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ఎస్పీ మార్గనిర్దేశం చేశారు. ఎలక్షన్ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యలు, చెక్‌పోస్ట్ వద్ద ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే సరిహద్దు పోలీసులతో పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా విధులు నిర్వహించాలని ఎస్పీ కరుణాకర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహలక్ష్మి మంజూరయినట్లు చెప్పే అధికారం ఎవరిది...బీజేపి నాయకులదా?

### పరకాల బీజేపి కౌన్సిలర్లు

**పరకాల,ప్రభాతవార్త:** గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పగా సామాన్య నిరుపేదలు ఆర్థిక నష్టాన్ని భరించి అర్జీలు పెట్టుకున్నారని ప్రభుత్వం నుండి గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు గృహలక్ష్మి మంజూరయినట్లు మోసం చేస్తున్నారని పరకాల బీజేపి కౌన్సిలర్లు ఆర్పి జయంత్‌లాల్,కొలనుపాక భద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .అసలు మంజూరయిన విషయాన్ని తెలిపే అధికారం బీఆర్ఎస్ నాయకులదా? ఎంపిడిఓదా లేదా కమిషనర్‌దా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు,బీసీ,మైనార్టీబంధు,గృహలక్ష్మి పథకాలను తీసుకొచ్చారని, సొంత పార్టీ కార్యకర్తలకే ఇస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.అధికారులు సైతం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి,ఉపాధ్యక్షుడు గాజుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కమిషనర్



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 11

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యాక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కార నిమిత్తం వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం కమిషనర్ అధికారులతో పెండింగ్ ఫైళ్ల పరిష్కరణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు, ప్రతిరోజు తాగునీటి సరఫరా, లీకేజీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని శాఖల నుంచి దస్త్రాల పెండింగ్ చాలా వరకు పరిష్కరించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పక్షం రోజుల్లో పరిష్కరించాలన్నారు. పట్టణ ప్రగతి విభాగంలో అధిక మొత్తం ఫైళ్ల ఉన్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 66 డివిజన్లలో ప్రణాళిక బద్ధంగా యాంటి మలేరియా, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వదలడం, పారిశుధ్య నిర్వహణ తదితర చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీల వల్ల తాగునీరు అందడం లేదనే లీకేజీలకు సంబంధించిన నివేదికను తక్షణమే అందించాలని ఎస్ఇని ఆదేశించారు. పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్, రషీద్, ఎస్ఇలు, కృష్ణారావు, ప్రవీన్ చంద్ర, సిఎంహెచ్ఓ డా. రాజేష్, సిటి ప్లానర్ వెంకటన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్‌లు రవిందర్, కృష్ణారెడ్డి, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ అన్ని శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 11

గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట ఏర్పాట్ల చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాయలంఒల జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహానగర వ్యాప్తంగా పలు ప్రదేశాల్లో గణేష్ నిమజ్జనం చేసే నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలన్నారు. వరంగల్ జిల్లాలోని జిడబ్ల్యు ఎంసి పరిధిలోని 10 ప్రదేశాలలో హనుమకొండ జిల్లా పరిధిలోని 14 ప్రదేశాల్లో గణేష్ నిమజ్జనం జరగున్న దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా క్రేన్ల ఏర్పాటు, లైటింగ్, మంచినీటి, పారిశుధ్యం, బారికేడింగ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. వరంగల్ జిల్లాలోని జిడబ్ల్యు ఎంసి పరిధిలో గల చిన్న వడ్డేపల్లి చెరువు, కోటి చెర్వు, ఉరుసు చెరువు, బెస్తం చెరువు, గుండు చెరువు, కట్టమల్లన్న చెరువు, ఆగర్తల చెరువు, సింగారం చెరువు, మామునూరు చెరువు, తిమ్మాపూర్ చెరువులలో, హన్మకొండలోని బంధం చెరువు, పద్మాక్షి గుండం చెరువు, గోపాల్పూర్ చెరువు, బీమారం, వంగ పహాడ్, ఎల్లాపూర్ పెగడపల్లి, కడిపి కొండ, రాంప్పేట్, రాంపూర్, సోమిడి, హసన్‌పర్తి, మడికొండ, గుండ్ల సింగారం, చెరువుల్లో నిమజ్జన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్, రషీద్, ఎస్ఇలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కృష్ణరెడ్డి, హెచ్ఓ రమేష్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

### భారీగా తరలి వచ్చిన భక్తులు

### తామరపూలతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ





**గణపురం, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా చివరి సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి, నందీశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముఖ హాజరు

### అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన డీఈఓ జి. పాణిని

### ఫేషియల్ ఆప్ హాజరు నమోదును పర్యవేక్షించిన ములుగు జిల్లా సెక్టోరియల్ అధికారి అర్శం రాజు

**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముఖ హాజరు కోసం జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు సోమవారం 11 వ తేదీన విద్యార్థుల వివరాలు నమోదు ప్రారంభించారు. 353 స్కూళ్లలో ముఖ హాజరు పూర్తవగానే ప్రభుత్వ పాఠశాలల్లో ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించి, ఈ విధానంలో విద్యార్థుల హాజరును ఎలా నమోదు చేయాలన్న అంశంపై ఇప్పటికే ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. జిల్లాలోని 353 ప్రభుత్వ పాఠశాలల్లో 20,577 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే ప్రతి స్కూల్‌లో విద్యార్థుల హాజరును ఎంఈఓ, డీఈఓ, కలెక్టర్ వంటి వారే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అవకాశముంటుంది. ఎక్కువ రోజుల పాటు పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఆరా తీయడానికి వీలవుతుంది. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని ఆదేశం మేరకు సోమవారం ప్రారంభమైన ఫేషియల్ అటెండెన్స్ యాప్‌ను జిల్లా సెక్టోరియల్ అధికారి అర్శం రాజు పర్యవేక్షించారు. వెంకటాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, నల్లగుంట జడ్పీహెచ్ఎస్, మండల పరిషత్ పాఠశాలలను ఆయన సందర్శించి ఫేషియల్ ఆప్ ద్వారా విద్యార్థుల నమోదు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించి తగిన సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం బిల్లులు చేయుటకు ఈ హాజరునే ప్రామాణికంగా తీసుకుంటారని, ప్రయాణ భత్యం, స్కాలర్‌షిప్‌లు మరియు ఎఫ్ఎల్ఎన్ అసెస్మెంట్‌కి ఈ హాజరును పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, అజ్మీర ప్రతాప్, పెండ్యాల సతేంద్రం, సూత్రాల రవి, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున పాల్గొన్నారు.



# విద్యార్థులపై పోలీసుల దాడులు సిగ్గు చేటు

### సీపి దౌర్జన్యాన్ని, వీసీ అవినీతిపై గవర్నర్‌కు ఫిర్యాదు

### పి.ఎచ్.డీ సీట్లను అమ్ముకున్న వీసీపై చర్యలు తీసుకోవాలి

### అవినీతి వీసీపై విచారణ కమిటీని వెంటనే వేయాలి

### బిజిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాకతీయ యూనివర్సిటీలో పీ.ఎచ్.డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని ధర్నా చేస్తున్న విద్యార్థిని విద్యార్థులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి కొట్టడం సిగ్గు చేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. పోలీసుల దాడిలో గాయాలపాలైన వారిని పరామర్శించి నిరసన చేపట్టిన విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ అవినీతి విసిపై ప్రశ్నించిన విద్యార్థులను పోలీసులతో కొట్టించడం హేయమైన చర్య అన్నారు. విద్యార్థి సమస్యల్లో పోలీసుల జోక్యం అర్థం కావడం లేదని వీసి అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికి పోలీసులను వాడుకోవడం నీచమైన చర్య అన్నారు. విద్యార్థుల దాడుల విషయంలో రాష్ట్ర గవర్నర్‌ను విద్యార్థి నాయకులు కలిసి వీసీ పై పోలీస్ కమీషనర్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. కస్టడీ లో ఉన్న విద్యార్థులపై పోలీసులు కొట్టడం కక్ష సాధింపు చర్యేనని ఎం.జీ.ఎం నుండి కోర్టుకు తీసుకు రావడానికి ఐదు గంటల సమయం తీసుకోవడంతో తెలుస్తుందని అన్నారు. డాక్టర్లను బెదిరించి పోలీసులకు అనుగుణంగా రిపోర్ట్ రాయించే ప్రయత్నం చేసారని యూనివర్సిటీలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి నందుకే వీసీ అక్రమంగా కేసులు పెట్టించారని పేర్కొన్నారు. కోర్టు జడ్జిమెంట్ లను అమలు చేయకుండా ధిక్కరించినందుకు వీసీ రిజిస్ట్రార్ పై కేయూ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ ను తీసేసి ప్రయత్నం చేయిస్తున్నాడని, ఒక ఎఫ్.ఐ.ఆర్ కేసు వున్న వ్యక్తితో సీపీ పక్కన కూర్చోపెట్టుకొని ప్రెస్ మీట్ పెట్టీ అబద్దాలు చెప్పించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. విద్యార్థుల విషయంలో న్యాయం జరిగే వరకు విసిని సస్పెండ్ చేసేంత వరకు బిజెపి సంపూర్ణ మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భైరీ శ్యాం సుందర్, ఆడెపు వెంకటేష్, గుండా ప్రభాకర్ గుప్తా, మైదం వీరస్వామి విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

# హనుమాన్ నగర్‌గా మారిన సాకరాసికుంట

### అభివృద్ధి కమిటీ సూచన మేరకు స్పందించిన ఎమ్మెల్యే



**వరంగల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని సాకరాశికుంటను పేరు మారుస్తూ హనుమాన్ నగర్‌గా నామకరణ చేస్తున్న సందర్భంగా అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ ఈ కార్యక్రమానికి హాజరై అభివృద్ధి కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాకరాశికుంట ప్రాంతాన్ని హనుమాన్ నగర్‌గా మార్చడం పట్ల హనుమాన్ నగర్ వరద ముంపుకు గురి కాకుండా చర్యలు చేపట్టబం జరిగిందని అన్నారు. డ్రైనేజి పనులు త్వరిగతిన పూర్తి చేసి రాబోవు వర్షాకాలంలోపు ఈ ప్రాంతాన్ని గొప్పగా మార్చుతానని హామీ ఇచ్చారు. డివిజన్లలోని అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందని అభివృద్ధిలో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచుతున్నామని రాబోవు రోజుల్లో కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాది దొరికేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ నగర్ అభివృద్ధి కమిటీ కమ్యూనిటీ హాల్ కు 10 లక్షల రూపాయలు కేటాయిస్తు అభివృద్ధికి తాను సహకరిస్తానని రాబోవు ఎన్నికల్లో తనకి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సిద్ధం రాజు, ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ పెద్దలు హాజరయ్యారు.

# సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు అయాలు

### అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చెయ్యాలని డిమాండ్

### టీచర్లకు 26 వేల కనీస వేతనం అమలు చెయ్యాలి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సోమవారం నండి నిరవధిక సమ్మెను జయప్రదం చేయుటకు టీచర్లు కంకణం కట్టు కున్నామని మా డిమాండ్లను వెంటనే అమలు చేయాలని సిఐటియుసి. ఎఐటియు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని రానున్న రెండు సంవత్సరాల అర్ధ దశబ్ది ఉత్సవాలు జరుపుకొనుటకు సిద్ధంగా ఉన్నామని అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యమ సమయములో అనేక పోరాటాలు చేశామని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం ప్రకటించిందని దీంతో రాష్ట్ర అంగన్వాడి ఉద్యోగులు తీవ్ర నిరాశతో చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇతర రాష్ట్రాలలో ఉద్యోగ భద్రత సరైన వేతనం ఇస్తున్నారని కేరళ అస్సాం గత రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ పండుగ బోనస్ కల్పించిందని అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నా సమ్మెలో సిఐటియు ఏఐటియుసి డిఆర్టియు సంఘాల జాయింట్ సమావేశంలో ఆగస్టు 12న హైదరాబాద్ లో సమావేశం జరిగిందని అన్నారు. అంగన్వాడీలకు 26 వేల కనీస జీతం రెండు లక్షల ప్రమాద బీమా ఆసరా పెన్షన్ 10లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి సంఘాల జేఏసీ సభ్యులు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ వెంకటేశ్వర కళామండలి కమిటీ ఏకగ్రీవం

### గౌరవ అధ్యక్షులుగా కునూరు రంజిత్ కుమార్ గౌడ్



**కమలాపూర్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కమలాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈటల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు ఈటల సమ్మయ మాట్లాడుతూ లక్ష్మీ వెంకటేశ్వర కళామండలి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని అన్నారు గౌరవ అధ్యక్షులుగా కునూరు రంజిత్ కుమార్ గౌడ్, అధ్యక్షులుగా పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజు గౌడ్, కోశాధికారిగా పరకాల వీరస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జక్కు రాజబోసు గౌడ్, కార్యదర్శిగా తోడేటి పెద్ద సదానందం గౌడ్ లను సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగిందన్నారు. అక్ష్మీ వెంకటేశ్వర కళామండలి నూతన కమిటీని వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినధులు హర్షం వ్యక్తం చేశారు.

# గృహలక్ష్మి పథకం వరం లాంటిది



**నడికూడ,ప్రభాతవార్త:** గూడు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం వరం లాంటిదని పరకాల మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపి అన్నారు. సోమవారం జగన్నాదం బుచ్చమ్మ, సూజాతల నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతంగా స్థలం ఉండి ఇళ్ళు నిర్మించుకోవాలన్న పేదల కలలను నిజం చేసేందుకు సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేశారన్నారు.ఈ పథకంలో భాగంగా సొంతింటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు.పూర్తిగా ఇళ్ళు లేని పేదలు,గుడిసెలలో జీవనం సాగించే వారు,ఇల్లు కూలిపోయిన వారు,అద్దె ఇంట్లో ఇండేవారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పేదలకు వరంలాంటి ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రజిత, కుంకుమశ్వర ఆలయ కమిటి మాజి చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి, వార్డు ఉపాధ్యక్షులు యంసాని అశోక్, కాశాదికారి తోట రవిందర్, కార్యదర్శి మహ్మద్ అల్తాఫ్ పాల్గొన్నారు.

**నాగారంలో**

పరకాల మండంలోని నాగారం గ్రామంలో వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి గృహలక్ష్మి లబ్ధిదారుల భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చిన మహోన్నత నేత సీఎం కేసీఆర్ అన్నారు.రాష్ట్రంలో ఇళ్ళు లేని వారు ఉండకూడదు అనేది కేసీఆర్ ఆకాంక్ష అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి వర్తింపజేస్తామన్నారు. ముఖ్యమంత్రిఒ మానస పుత్రిక గృహలక్ష్మి పథకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల పీఎసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య యావవ్,ఏరుకొండ శ్రీనివాస్,మద్దెల బాబు,చల్లా దామోదర్ రెడిడ,వార్డు సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కక్షలో భాగమే

### అక్రమ అరెస్టులతో టిడిపిని పలుచన చేయలేరు

### టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్

**వరంగల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు గౌరవ చంద్రబాబు నాయుడు సంబంధం లేని కేసులో అరెస్టు చేయడం రాజకీయ కక్షలో భాగమేనని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. అక్రమ అరెస్ట్‌తో చంద్రబాబు నాయుడును రాజమండ్రి జైలుకు తరలించడాన్ని నిరసిస్తూ తెలంగాణ టిడిపి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి చిలువేరు



రవీందర్ పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 41 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా ముందుచూపుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని అన్నారు. హైటెక్, టెక్నాలజీకి విజన్ ఉన్న ముఖ్యమంత్రిగా మంచికి మారుపేరైన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని రాబోయే ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత మీ యొక్క పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో మీ ఊహకే వదిలేస్తున్నామని హెచ్చరించారు.

## జనగామ వార్త

# రైతాంగ సాయుధ పోరాటయోధుల్ని మరిచిన కేసీఆర్

**- తెలంగాణ పోరాట సర్వ హక్కులు సీపీఐ కే**

**- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి**

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

రైతాంగ సాయుధ పోరాటయోధులను సీఎం కేసీఆర్ మరిచారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వహక్కులు సీపీఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ మేమే అని ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని జాతీయ కార్యవర్గ సభ్యులువ, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సోమవారం జనగామలోని నల్లానర్సింహులు విగ్రహం వద్ద ప్రారంభం అయ్యాయి. తెలంగాణ టైగర్, పోరాట యోధుడు నల్లా నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అధ్యక్షత వహించగా చాడా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం ముఖాలు చెలరేగి ప్రజలను చిత్రహింసలకు గురిచేసేవారన్నారు. ఈక్రమంలోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ పదిలక్షల ఎకరాల భూములను పంచడం జరిగిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతోపాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలో ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదని, నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా



ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేకమంది పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులకు వ్యతిరేకంగా జరిగిందని, బీజేపీ దొంగమాటలు మాట్లాడుతుండన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాఖాన్ లాంటివారు ముస్లింలే కదా అని ప్రశ్నించారు. ఈనెల 17న హోం మంత్రి అమిత్‌షా ఒకవైపు, సోనియాగాంధీ మరోవైపు సభలుజరపడం సిగ్గుచేటన్నారు. వారికి ఏం హక్కు ఉందని సభలు జరుపుతున్నారని వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఆనాడు జనగామ ప్రాంతం చిత్రహింసలకు గురైందని, రజాకార్లు దోపిడిచేసి కర్కషంగా మనుషుల మాన ప్రాణాలు తీశారన్నారు. ఆ త్యాగాలను పాలకులు గుర్తించడం లేదని, సాయుధ పోరాటం లేకుండా తెంగాణ మరో పాకిస్తాన్ అయ్యేదన్న కేసీఆర్ ఎందుకు నాయకుల త్యాగాలు గుర్తించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో స్మృతివనం ఏర్పాటు చేయాలని, పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ తన కుర్చీకోసమే పాకులాడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ ఏర్పడిందని, అందులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎంతో వీరోచితమైందన్నారు. ఆనాడు సీఎంగా ఉన్న రోశయ్యను విమర్శించిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ విమోచనాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని, అధికారంలో ఉన్నామనే నిర్వహించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయనకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జనగామలో ప్రారంభించగా దేవరుప్పుల మండలం కామారెడ్డికి చేరుకుని బందగి స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఠానూనాయక్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడినుంచి పాలకుర్తి చౌరస్తాలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపలిన జనార్దన్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి, ప్రశాంత్, అరుణ, మల్లయ్య, యాకూబ్, మల్లేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామికి లక్షబిల్వార్చన

*పాలకుర్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యము, అఖండ దీపారాధన, అగ్నిప్రతిష్ఠాపన, రుద్రావణము బిల్వార్చన, కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చన నిర్వహించారు. ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపట్ల నిరసన కార్యక్రమాలుచేపట్టాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపట్ల జనగామ టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసంరద్భంగా జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి రామిని హరీష్ మాట్లాడుతూ నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటన స్వాగతిస్తున్నామని, జనగామ నియోజకవర్గంలో కూడా అక్రమ అరెస్టుకు నిరసనగా ఎమ్మార్పీఎస్‌నాయకులతో కలిసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లిసమ్మయ్య,తాళ్లపల్లి ఎల్లేశ్, చీకట్ల నవీన్, ఎండి.ఎక్బాల్, సీసా శ్రీధర్, బైరుబాబు, పరకాల శ్రీనివాస్, గడ్డం కృష్ణ, ఎండి.చోటెమియా, ఎండి.సిరాజ్, మాచర్ల బిక్షపతి, గొల్ల శ్రీనివాస్, కనకరాజు, కిషన్‌ప్రసాద్, సురేష్, శ్రీకాంత్, బాలరాజు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవం కోసం గుంజ స్థాపన

*జనగామ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని 27వార్డులోని పాతబీటు బజార్‌లో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా గుంజ స్థాపన కార్యక్రమాన్ని పూజారి గోవిందయ్య ఆధ్వర్యంలో సోమవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, కమిటీ సభ్యులు ఐత శ్రీకాంత్, బచ్చు అశోక్, సోమ హనుమంతరావు, నందకిషోర్ బజాజ్, పాండు,బచ్చు రమేష్, గోవింద్ లోయ, అరుగుల శ్రీనివాస్ పాండు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన కొల్లూరి యాదగిరి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి సోమవారం స్థానిక సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎండి.కైసర్, ఉప్పరోజు నరసింహచారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంగోలు దేవదాసు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మల్లేశ్‌గౌడ్ సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి అంజనేయులుగౌడ్ రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డుసభ్యులు మల్లయ్యగౌడ్, భాస్కర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు మహేష్, చిటుకూరి రాజు, బాబుసుధాకర్ పాల్గొన్నారు.

## అమీన్‌పేట జీపీకి స్వచ్ గ్రామీణ సర్వేక్షన్ అవార్డు

*నెక్కొండ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

అమీన్‌పేట గ్రామపంచాయతీకి స్వచ్ గ్రామీణ సర్వేక్షన్ అవార్డు రావడంపట్ల హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, పంచాయతీ సెక్రటరీ ప్రియాంక అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నిక్తపట్నాయక్, డీపీవో కల్పన, జిల్లా ఉన్నతాధికారులు, గ్రామ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## 18న వినాయక చవితి ఉత్సవ ప్రారంభం

**- 27న వినాయక నిమజ్జనం**

*జనగామ టౌన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*



రానున్న వినాయక చవితా ఉత్సవాల తేదీలను జనగామ జిల్లా ఉత్సవ సమితి ప్రకటించారు. జిల్లా కేంద్రం లోని శ్రీరాంనగర్ కాలనీలో వెలసిన హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గణేష్ ఉత్సవ సమితి సమావేశం అయ్యారు. ఈసమావేశంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు, మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని మాట్లాడారు. శాస్త్ర పూర్వ సిద్ధాంత రిత్యా భాద్రపద శుద్ధ చవితి మధ్యాహ్న వ్యాపినిగా గ్రహించాలని, రెండురోజులు తిథి వ్యాపించిన సందర్భాలలో తదియతో కూడిన చవితి గ్రహించాలని తెలిపారు. ఇదే విషయాన్ని తెలంగాణ విద్వత్సభ కూడా ప్రకటించినట్లు తెలిపారు. ఉత్సవ సమితి ప్రతినిధులు గునిగంటి రామకృష్ణ, బచ్చు బాలనారాయణ మాట్లాడుతూ ఈనెల 18న వినాయక చవితి ఉత్సవాలు, వినాయక ప్రతిష్ట ప్రారంభం చేసుకోవాలని, 27వ తేదీన నిమజ్జనం నిర్వహించుకోవాలని ప్రకటించారు. ఈసమావేశంలో ఉత్సవ సమితి గుజ్జుల కుమారస్వామి, రాజేశ్వర భార్గవ, దేవస్థాన కార్యదర్శి యెలసాని రాంబాబు పాల్గొన్నారు.

## లింగాల ఘణపురం పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఏసీపీ

*లింగాలఘణపురం, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్‌ను సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు, పోలీస్‌స్టేషన్ పరిసరాలు, పోలీస్ సిబ్బంది యూనిఫాం తదితర వస్తువులు, క్రైమ్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్ ఎస్ఐ బి.ప్రవీణ్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేను గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించలేదు

- తిన్నింటి వాసాలు

లెక్కపెట్టకూడదు

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను తాను ఎప్పుడు ప్రోత్సహించలేదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. జనగామ జిల్లాస్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు, ఎడ్లబండి విగ్రహాల ప్రారంభం అలాగే రైతు విశ్రాంతి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై ప్రారంభించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో తాను అమలు చేశానని తెలిపారు. రైతును రాజు చేయాలనే తలంపతో రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత కరెంటు, నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్ 7లక్షల 30వేల నిధులతో రైతు, మహిళ రైతు, ఎడ్లబండి విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మార్కెట్‌కు వచ్చిన రైతులకు విశ్రాంతి భవన నిర్మాణంకోసం 41లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రెండుకోట్ల నిధులతో చేపట్టిన కవర్ షెడ్‌నిర్మాణం నిలిచిపోయిందని, దానిని తిరిగి పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధుల గెలుపులో ఎవరి సహకారం లేకుండా అందరిని గెలిపించుకున్నానన్నారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టకుండా పనిచేయాలని హితవు పలికారు. రాజకీయ అవకాశం ఇచ్చిన నాయకుని మరిచిపోకుండా సహకారం ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఏటీఎం, బీటీఎం పోయిన ఇబ్బంది లేదని రాబోయే రోజుల్లో సీటీమ్‌తో పని చేస్తానన్నారు. స్థానిక నాయకత్వం రుచి చూపించి అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, రడపాక సుదర్శన్,సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు జిల్లా మార్కెటింగ్ అధికారి బిల్లం నరేంరద, డీఈఈ ఎల్లేశ్, మార్కెట్ సెక్రటరీ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గడ్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుగల్ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ అన్నారు. సోమవారం జఫర్‌గడ్‌మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు నివారణ టీకాలు నిర్వహించారు. ఈసంరదర్భంగా గ్రామంలోని 68పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈకార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రలు కె.లచ్చయ్య, సిహెచ్.నగేష్, జి.రాజు, ఎస్.రమణాచారి, ఎండి.ఆయన్, ఎం.రవీందర్ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి పేరుతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్

పాలకుర్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



ఆలయాల అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతుందని అన్నారు. వేదపండితులు, అర్చకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గనాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ప్రజాదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. వల్మిడి, పాలకుర్తి, బమ్మెర ఆలయాల అబివృద్ధి రాజకీయ లబ్ధికోసమే అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజాసేవలో ఉంటున్న ఝాన్సీరెడ్డి రాబోయే ఎన్నికల్లో గెలువడం ఖాయమన్నారు. సమావేశంలో జలగం కుమార్, మల్లారెడ్డి, సత్తయ్య, కమ్మగాని నాగయ్య, గోనె మహేందర్‌రెడ్డి, గాదెపాక భాస్కర్, భాస్కర్‌నాయక్, ఐలేష్‌యాదవ్, మాదాసు హరీష్, ఎల్లయ్య, రమేష్, నీరటి చంద్రయ్య, నారగోని ఎల్లయ్య, సంపత్, రాజిరెడినడ, శ్రీనివాసరావు, వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

దేవరుప్పుల, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం ధరావత్ తండా గోప్యనాయక్ తండా నుంచి బీఆర్ఎస్ పార్టీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఇప్ప పృథ్విరెడ్డి నాయకత్వంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. లంబాడా, గిరిజన బిడ్డలను బీఆర్ఎస్ సర్కార్ అన్ని విధాలుగా మోసం చేసిందని, ఈ సందర్భంగా బీఆర్ఎస్‌ను వీడిన నాయకులు తెలిపారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఎస్టీ డిక్లరేషన్ అమలు చేస్తామని బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వారిలో కాంటెస్టెడ్ సర్పంచ్ ధరావత్ ఖీమానాయక్, బీఆర్ఎస్ ప్రస్తుత ఉపాధ్యక్షుడు ధరావత్ అమర్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోతు రవీందర్‌నాయక్, మాజీ వార్డుసభ్యుడు నర్సయ్య, బీఆర్ఎస్ మహిళ సంఘం అధ్యక్షురాలు బానోతు మంజుల, ఉపాధ్యక్షురాలు బానోతు శారద, సీనియర్‌నాయకులు రవీందర్, సోములు, ఠాకూరు, జితేందర్, నర్సింహా, నవీన్, కిరణ్, వీరమ్మ నాయకులు సహా 80మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నల్ల యాదగిరి, కృష్ణ,తుకారాం, చింతల రవీందర్‌రెడ్డి, వేణు, రవీందర్, దేవానాయక్, పాల్గొన్నారు.

## వాసవీ మాత అమ్మవారికి 108సువర్ణపుష్ప సహిత లక్ష పుష్పార్చన

జనగామ, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



జనగామలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సీతారామ చంద్ర నగరేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రావణ మాసం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేదపండితులు యల్లంబట్ల ప్రసాద శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అమ్మవారికి 108సువర్ణ పుష్ప సహిత లక్ష పుష్పార్చన చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జనగామలోని వైశ్య మహిళామణులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జనగామ వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గవర్నర్ మానేపల్లి రామారావు 1350గ్రాముల వెండి నాగపడిగను నగరేశ్వర స్వామికి బహుకరించారు. కార్యక్రమంలో వేదపండితులు మేళ్లచెర్వు అప్పయ్యశాస్త్రీ, వారణాసి పవన్‌శర్మ, అవ్వారు నర్సింహ ప్రసాద్ వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ద రమేశ్,కోశాధికారి రామిని రాజేశ్వర్‌లతోపాటు ఇతర ట్రస్టు సభ్యులు, జనగామ పురప్రముఖులు జనగామలోని వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు జైనరమేష్, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బిజ్జాల నవీన్, తొడుపునూరి కవిత ప్రసాదన, కలకుంట్ల శ్రీనివాస్, కాసాల సంతోష్, గందె వేణు, ఉపేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కడియంను కలిసిన చిన్నపెండ్యాల పార్టీనాయకులు

చిల్పూర్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుకున్నారు. ఈసందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి కడియం శ్రీహరికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ప్రకటించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిల్పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, రాజవరం ఎంపీటీసీ మారెపల్లి శ్యాం కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డమీది అశోక్‌కుమార్, గడ్డమీద వెంకటస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు ఇల్లందుల హరిబాబు,కడియం యువసేన అధ్యక్షుడు ఇల్లందుల విజయ్ పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల అధ్యక్షునిగా మడికొండ కర్ణాకర్

దేవరుప్పుల, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



దేవరుప్పుల బీజెవైఎం మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల యువజన మోర్చ అధ్యక్షులుగా మడికొండ కర్ణాకర్, ప్రధాన కార్యదర్శులుగా పూసల రాజు, కె.రమేష్, ఉపాధ్యక్షులుగా మహేష్, మహేందర్, లంగిడి రాజు, కార్యదర్శులుగా మొలుగురు ఉదయ్, గుగులోతు సోమన్న, అనిల్, కోశాధికారి కంకటి రాజు సోషల్, మీడియా కన్వీర్‌గా బండిరాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బీజెవైఎం మండల అధ్యక్షులు మడికొండ కర్ణాకర్ మాట్లాడుతూ యువతను సమీకరిస్తు పార్టీ బలోపేతానికి పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బీజెపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌కు, కార్యవర్గ సభ్యులు లేక రామ్మోహన్‌రెడ్డికి ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, మండల అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### -ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు

### వినతినందించిన కార్మికులు

*కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*



విద్యుత్ అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు విద్యుత్ అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును ధన్వాడ గ్రామంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తమ సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విద్యుత్ సిఅండ్ఎండితో ఫోన్‌లో మాట్లాడి సమస్యల గురించి వివరించారు. అదేవిధంగా అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి కూడా తీసుకు వెళ్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులు మారగోని వెంకటేష్, మహేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛతాహి సేవా అవగాహన

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



స్వేచ్ఛతాహి సేవా అవగాహన కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. గర్బేజ్ ఫ్రీ ఇండియా అనే నినాదంతో ప్రతిగ్రామం వ్యర్థరహిత, పరిశుభ్రతను పెంచుటకు సెప్టెంబర్ 15నుండి అక్టోబర్ 2వరకు చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించారు. అలాగే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం గోడ ప్రతును ఆవిష్కరించారు. డిఆర్‌డిఓ పురుషోత్తం, డిపిఓ ఆశాలత, ఇతర జిల్లా అధికారులు, ఎస్‌బియం కన్‌సల్‌టెన్స్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రశాంత వాతావరణంలో గణష్త్ర ఉత్సవాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ తన ఛాంబర్‌లో వినాయక చవితి సందర్భంగా గణేష్ త్సువాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయం నందు సోమవారం భూపాలపల్లి ఆర్యవైశ్య మహాసభ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..సిఎం కేసిఆర్ అన్ని మతాలకు, కులాలకు తగిన ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. దేవాలయాల్లో దూపదీప నైవేద్యం కింద పురోహితులకు వేతనం కూడా ఇస్తుందన్నారు. ఆర్యవైశ్యులు కూడా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంచి వ్యాపారాలు చేయాలని, ప్రభుత్వపరంగా దానికి సహకరిస్తామని వారు ఈసందర్భంగా తెలిపారు. అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకుడు శిరుపా అనిల్, జిల్లా మహాసభ అధ్యక్షుడు ఐతు రమేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలు అందరికీ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలి

### గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*మంగపేట సెప్టెంబర్11, ప్రభాతవార్త*



నిరుపేదలు అందరికీ గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు పెట్టి ప్రజల సమక్షంలో అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ లక్ష్మీ పథకానికి అర్హతలను బట్టి నిరుపేదల కుటుంబాలకు అందించాలని జయరాంరెడ్డి కోరారు.మంగపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకులు వారు అనుకున్న వారికి, వారి అనుచరులకు ఏకగ్రీవంగా ఎంపిక చేసి గ్రామాల్లో వారి అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే గృహలక్ష్మీ పథకం అంటూ వ్యవహరించే తీరు అప్రజాస్వామికమని అన్నారు. గ్రామాలల్లో గ్రామ సభలు నిర్వహించి అన్ని పార్టీలకు అతీతంగా ప్రజల సమక్షంలోపక్షంలో తీర్మాణాలు చేసి అర్హులైన వారిని ఎంపిక చేసి జాబితాను తయారు చేయాలని జయరాంరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామాల్లో సభలు నిర్వహించి గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య , జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుద్య శా ్యంలాల్ బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి క్కరి నాగేంద్రబాబు, కాటబోయిన నర్సింహారావు, ఎర్రంకాని చంద్రశేఖర్, మహబూబ్‌ఖాన్, కోడెల నరేష్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివారావు, ముత్తినేని ఆదినారాయణ, హిదయతుల్లా, చాద మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## విధుల బహిష్కరణ

### సమస్యలు పరిష్కరించాలి

*మంగపేట సెప్టెంబర్11, ప్రభాతవార్త*



తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా మండల విధ్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న సమగ్ర శిక్షణ(మేసెంజర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు), సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తమను ప్రభుత్వ ఉధ్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆంధోళ చేస్తున్న ధర్నా వలన మండల విధ్యా వనరుల కేంద్రంలో విధ్యాశాఖ నుండి వచ్చే మేల్స్ ట్రాన స్ఫర్స్, ఆన్‌లైన్ డెటా ఎంట్రీ ముఖ్యమైన పనులు ఆలస్యం అవుతున్నాయని వీరి సమస్యలను అధికారులు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఎంఇఓ లకావత్ రాజేష్ కోరారు.

## పరకాల ఎమ్మెల్యేను ప్రజలు నిలదీసే రోజులొచ్చాయి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

*పరకాల,ప్రభాతవార్త:*

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు నిలదీసే రోజులొచ్చాయని నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో ఎమ్మెల్యే జన్మదినం రోజున గృహలక్ష్మి,దళితబందు,బీసి బందు రాలేదని యువకులు నిలదీశారని పరకాల మాజీ ఎమ్మెల్యే,బీజేపి రాష్ట్ర నాయకుడు మొలుగూరి బిక్షపతి అన్నారు.సోమవారం పట్టణంలోని బీజేపి కార్యలయంలో పట్టణ అద్యక్షుడు మార్త బిక్షపతి అద్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతీ గ్రామంలో ఎమ్మెల్యేను చల్లా ధర్మారెడ్డిని నిలదీస్తారని 119 నియోజక వర్గాల్లో జరిగే ఎన్నికల్లో తోలుత ఓడిపోయేది చల్లా ధర్మారెడ్డి అని జోస్యం చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు.గృహలక్ష్మికి 12500 కోట్ల బడ్జెట్ కెటాయించి తొమ్మిది సంవత్సరాలయినా ఇప్పటి వరకు ఎంత మందికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టించారని ప్రశ్నించారు.1,30,000 కోట్లు దళితబందుకు కెటాయించి ఇప్పటి వరకు 1100 మందికి మాత్రమే ఇచ్చి,మిగతా దపాలుగా ఇస్తామని అంటే 50 సంవత్సరాలు కేసీఆర్ పాలనలోనే ప్రజలు ఉండాలనేది కేసీఆర్ ఆలోచన అని అన్నారు.తెలంగాణలో కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపి ప్రభుత్వం వస్తుందని అన్నారు.పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు ఏం న్యాయం చేశారో ప్రజలందరూ ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే అనుచరులకు తప్ప నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందించని ఎకైక ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి అని అన్నారు.ఆయన వేల ఎకరాల భూములు కొనుక్కొని బాగుపడ్డాడని,ప్రజలకు ఎటువంటి పథకాలు ఇవ్వకుండా వచ్చిన పథకాలలో తన అనుచరులకే ఇస్తున్నాడని అన్నారు.రాష్ట్రంలో బీజేపి ప్రభుత్వం రావడంతోనే జర్నలిస్టులకు 240 గజాల ఇంటి స్థలం ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్,జిల్లా కార్యదర్శి ఏర్రం రామన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్,కుక్కల విజయ్,ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి,పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య,సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి,దుబాసి వెంకటస్వామి,పట్టణ సోషల్ మీడియా కో కన్వీనర్ మొలుగూరి సాయి తరుణ్,ఎస్టి మోర్చా పట్టణ అద్యక్షుడు పాలకుర్తి ప్రతాప్,కానుగుల గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అండగా ఉంటుంది

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. గడపగడపకు మహిళా కంగ్రెస్ ప్రచార కార్యక్రమంంలో భాగంగా దమ్మపేట మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించి మహిళలతో మాట్లాడారు. జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పొదిలి జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ పెత్తందారుల అరాచక పాలన పట్ల ప్రజలను చైతన్యం చేస్తూ గడప గడపకు మహిళా కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వాలపై తిరగబడి తిరిమికొట్టాలి అనే నినాదంతో ముందుకు పోతూ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ప్రజలకు తెలియచెప్పారన్నారు. పందాల సరిత, బోడ దివ్య, బురుగు పద్మశ్రీ, రమాదేవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి



*గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త:* అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడిల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు రాష్ట్రవ్యాప్తంగా జెఏసి తలపెట్టిన నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా సోమవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆద్వర్యంలో ఏర్పాటు చేసి నిరవధిక సమ్మె శిభిరాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అతితక్కువ వేతనంతో విధులను సక్రమంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించి వేతనాన్ని 26వేలకు పెంచాలన్నారు. ప్రమాదభీమా 5లక్షలు, రిటైర్‌బెనిఫిట్స్ టీచర్లకు 10లక్షలు, హెల్పర్స్‌కు 5లక్షలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను నలబెట్టుకోవాలని సూచించారు. టిటిఎఫ్ రాష్ట్రనాయకులు మాళోత్‌శివ, శివ, భోజ్య, వీరు, శ్రీను, యుటిఎఫ్ మాజీనాయకులు జవ్వాజి నరసింహారావు, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు రమా, ఉమా, రమణ, కౌసల్య, సుజాత, తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలాదేవి, తాళ్ళూరిపద్మ, వసంత, సుజాత, కృష్ణకుమారి, ఎమ్మెల్య, విక్టోరియా, చంద్రకళ, రుక్కమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, తదితరులున్నారు.

## ధరలు తగ్గించకపోతే

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించుతాం

*ప్రభాతవార్త, సూర్యాపేట*

ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్లు వేయకుండా పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలే కెసిఆర్, మోదీను గద్దె దించడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు - నిరుద్యోగంను వ్యతిరేకిస్తూ సీపీఎం కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆ స ందర ్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరంత తగ్గించి ఎన్నికల సమయంలో ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోదీ ప్రభుత్వం ఉందని, దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఆరోపించారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతి రోజూ మాటలతో కాలం గడుపుతుందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు రాష్ట్ర ప్రభుత్వం కూడా తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, మేకపోయిన సైదమ్మ, వీరబోయిన రవి, శేఖర్, వేల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, ఆవిరి అప్పయ్య, రణపంగ కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, నాయకులు వల్లపుదాసు సాయికుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల

# ముగింపు సభను జయప్రదం చేయండి

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

ఈ నెల 17న హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మండల కేం ద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 1948లో సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 5 వేల మంది ఆత ్మబలిదానంతో నాటి హైద్రాబాద్ సంస్థానం భారతదుశంలో విలీనం అయిందని, ఇవాళ ఈ తెలంగాణ ప్రాంతంలో ప్రతి ఒక్కరు మేము భారతీయులమని సగర్వంగా చెప్పుకునేందుకు నాటి సిపిఐ పార్టీ చేసిన త్యాగమే కారణమని ఆయన గుర్తు చేశారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకుని నేటి ప్రత్యేక తెలంగాణ సాధన వరకు జరిగిన అన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందని, విద్యార్థులకు సంబంధించి శాస్త్రీయ విద్యా విధానం కావాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించి సాధించామని, రైతాంగం పండించే పంటకు గిట్టుబాటు ధర కావాలని నకిలీ విత్తనాల నుండి నకిలీ పురుగు మందుల బెడద నుండి రైతాంగాన్ని కాపాడాలని అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. రైతాంగానికి అవుట్‌పుట్ సబ్సిడీ కొరకు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకమని, ఈ దేశంలో రూపొందించిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల వెనుకక సిపిఐ చేసిన పోరాటాల కృషి ఉందన్నారు.

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బోనాల పండుగను పురస్కరించుకుని ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచులుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. అభివృద్ధి, వ్యాపార రంగాల్లో దేవరకొండ నియోజకవర్గం దూసుకుపోతుందని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సిఎం కెసిఆర్‌ను మరోసారి దీవించేలా చూడాలని ప్రార్థించానని తెలిపారు. ఆయన వెంట రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్ ్టీ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, కొడిదాల వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ దీప్లానాయక్, తోటపల్లి కృష్ణ, భూతరాజు సైదులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## లాభదాయకరమైన పంటలసాగుపై దృషిసారించాలి



*గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త:* ప్రభుత్వం సబ్సిడీ అందించి ప్రోత్సహించే ఆయిల్‌ఫాం వంటి లాభదాయకరమైన పంటల సాగుపై రైతులు దృషి సారించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారుల పంటల క్షేత్రసందర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధి శేరిపురం గ్రామంలో ప్రత్తి, వరి, మిర్చి,పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెగుళ్ళు, పురుగులు, సూక్ష్మదాతులోపాల గూర్చి రైతులకు పలుసూచనలు, సలహాలు చేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మోతాదుకుమించి రసాయనిక ఎరువులు వాడరాదన్నారు. రసంపీల్చే పురుగుల నివారణకు థయోమిథాక్సాన్‌కు 0.5గ్రా.లు, లేదా ఎసిటామాప్రైడ్ 0.3గ్రా.లు లీటర్‌నీటికి 10గ్రా.ల 19:19:19తో కలిపి పిచకారి చేయాలని సూచించారు. మిర్చివేరుకుళ్ళు, కాండంకుళ్ళు తెగుళ్లకు కాపర్‌ఆక్సీ క్లోరైడ్‌ను 3గ్రా.లు లీటరు నీటికికలిపి మొక్కల మొదళ్ళ భాగంలో తడపాలని సూచించారు. ఆయిల్‌ఫాం పంటలకు ప్రభుత్వం పోడుభూములకు కూడ సబ్సిడీలు అందిస్తుందని లాభదాయకమైన పంటలను సాగుచేసి అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్థరణ అధికారి ప్రశాంత్, రైతులు, తదితరులున్నారు.

## బావిలోపడి వివాహిత మహిళ మృతి

*గార్ల, సెప్టెంబర్11 ప్రభాతవార్త:*



వ్యవసాయ బావిలో పడి వివాహిత మహిళ మృతి చెందిన విషాదసంఘటన మండలంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు, బంధువులు కథనం ప్రకారం మండల పరిధి తిర్లాపురం కొత్తతండాకు చెందిన వివాహిత మహిళ లావూద్య దేవి(25) గ్రామం సమీపంలోని వ్యవసాయబావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు సంతానం. సమాచారం అందుకుని పోలీస్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. ఘటన ఆత్మహత్యా?,ప్రమాదవశాత్తు బావిలో పడిమృతి చెందిందా? పలు వివరాలు తెలియాల్సి ఉంది.

## భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటా

*వేములపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

వేములపల్లి మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి పుట్టల సత్యవతి భర్త మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పుట్టల భాస్కర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతునికి భార్యతోపాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. పుట్టల భాస్కర్ మరణవార్త తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రి బిల్లును చెల్లించి భాస్కర్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాన్ని వేములపల్లి తీసుకొనివచ్చేందుకు అవసరమైన ఏర్పాటు చేశారు. వేములపల్లి మండల కేంద్రంలోని మృతుని స్వగృహంలో పుట్టల భాస్కర్ మృతదేహంపై జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ, బిఆర్ఎస్ పార్టీ వేములపల్లి,మాడ్గులపల్లి మండలాల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, దైద జాన్సన్, ఉగ్గే మునీశ్వర్, నాగవెల్లి శంకర్‌తోపాటు డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, మాజీ సర్పంచులు మర్రి ఎలియాస్ నాగవెల్లి మధు, బంటు చుక్కయ్యగౌడ్, అక్షిత దినపత్రిక ఎడిటర్, ఎంజెఎఫ్, జాతీయ అధ్యక్షుడు దాస్ మాతంగి పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి స్థాయి ఉన్న నాయకులు కేసిఆర్ : ఎమ్మెల్యే రెడ్యానాయక్

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



నర్సింహులపేట, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)

ప్రధానమంత్రి స్థాయి ఉన్న దేశికి నేత ముఖ్యమంత్రి కేఆర్ అని, తెలంగాణలో ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలవైపు యావత్తు భారతదేశం ఎదిరిచూస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర వేడుకల మందిరంలో బిఆర్ఎస్ చేరికల సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షులు మైదం దేవేందర్, జిల్లా నాయకులు బేకుల యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన యువజన నాయకులు కోటగిరి చంద్రశేఖర్‌గౌడ్ నేతృత్వంలో వివిధ పార్టీలకు చెందిన పార్టీలకు చెందిన సుమారు 1వందమంది బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారిని, స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తున్నారన్నారు. ఇది భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సొంతరాష్ట్రంలో కూడ లేదన్నారు. కాళేశ్వరం నీటితో బీడుభూములను సాగు భూములుగా మారుస్తున్న అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. నేను స్థానికున్ని నియోజకవర్గ ఎమ్మెల్యేగా అభివృద్ధి చేసిన నాయకున్ని, రేపు ఓట్లు అడిగే హక్కు నాకే ఉందన్నారు. వివిధ పార్టీల నుండి ఓట్లు వచ్చి ఓట్లు అడుగుతున్నారని, వారికి కనీసం అభ్యర్థులు కూడ లేరని, ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బేకుల సుశీల, పిఏసిఎస్ చైర్మెన్, వైస్ చెర్మెన్ల సమ్మెట రాము, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్, బొబ్బ సంజీవరెడ్డి, సర్పంచ్ వేముల రజితారెడ్డి, రైతు బంధు సమితీ జిల్లా సభ్యులు సురేష్, ఎండి ఖాజామియాలతోపాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# గుడంబాను విక్రయిస్తే కేసులు నమోదు

నర్సింహులపేట, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)



ప్రభుత్వ నిషేదిత వస్తువైన గుడంబాను విక్రయిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం మండలంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో రూప్లాతండా శివారు పుణ్యతండాకు చెందిన జాటోతు జమున, అనసూర్యలు గుడంబా కాస్తుండగా పట్టుకుని 10లీటర్ల సారాయిని సీజ్‌చేసి ఇద్దరిపైకేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# చంద్రబాబును అరెస్టు చేయడం అప్రజాస్వామికం

మహబూబాబాద్, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కుట్ర పూరితంగా అరెస్టు చేసి 14రోజులు రిమాండ్‌కు పంపడం వైసిపి దుర్మార్గపు పాలనకు నిదర్శనమని టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ కొండపల్లి రాంచందర్‌రావు, నియోజకవర్గ ఇంచార్జీ సునిత మంగిలాల్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బాబు అరెస్టుకు నిరసనగా పార్లమెంట్ పరిధి మండలాల నాయకులతో కలిసి నిరహారధీక్ష చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న మద్దతును చూసి ఓర్వలేకనే ఈలాంటి అక్రమ కేసులతో కుట్రలు చేస్తున్నారన్నారు. బాబుపై కుట్రపూరితంగా పెడుతున్న కేసులను ప్రజలు చూస్తున్నారని, రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం ఖాయమన్నారు. వైసిపి దుర్మార్గపు పాలనను ప్రజలే ఇంటికి సాగనంపుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుతారపు వెంకట నారాయణ, ప్రేమ్‌చంద్, బొమ్మ వెంకటేశ్వర్లు, వివిద మండలాల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

తొర్రూరు, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త)



స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని సంఘం మండల అధ్యక్షుడు మామిళ్ళపల్లి నగేష్ అన్నారు. స్వర్ణకార సంఘం భవన నిర్మాణానికి 3 గుంటల భూమి రూ.20 లక్షలు కేటాయించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారన్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో స్వర్ణకార సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. మాకు సహకరించిన సంఘం గౌరవ సలహాదారులు రామసహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న, కోశాధికారి భిక్షపతి, నాయకులు విష్ణు, శ్రీనివాస్, శ్యామ్, ఉపేంద్రచారి, భాస్కరచారి, వేణు, రమేష్, రాజేందర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తొర్రూరు, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త)



అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు వరంగల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బంధు నారాయణ, సిఐటియు, ఎఐటియుసి జిల్లా నాయకులు జమ్ముల శ్రీనివాస్, బంధు మహేందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తొర్రూరు ప్రాజెక్టు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి కార్మిక సంఘాలు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్‌లు ప్రారంభించి 48 సంవత్సరాలు పూర్తి అవుతుందని రానున్న రెండు సంవత్సరాల కాలంలో అర్థశతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతున్న తరుణంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజీర్, సుమన్ నాయక్, జితేందర్ రెడ్డి, సురేష్, మల్లయ్య, ఎల్లయ్య, భిక్షపతి, అంగన్వాడి టీచర్స్ సుకన్య, లలిత, మంజుల, సాంబలక్ష్మి, పద్మరాణి, ప్రమీల, మనోధర, సురేఖ, సైదాబి, రామనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్సుసెల్‌లో దళితబంధు, గృహలక్ష్మి ఇవ్వాలని వినతి

నెల్లికుదురు, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)

మండలంలోని రావిరాల గ్రామంలో పార్టీలకు అతీతంగా అర్హులైన దళితులకు దళితబంధు, గృహలక్ష్మి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శశాంక్‌కు గ్రీవెన్సు సెల్‌లో వినతిపత్రం అందించినట్లు గ్రామానికి చెందిన దళితులు కదారి ఐలయ్య, నాగయ్య, వెంకన్న, సురుగు మల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మేము కలెక్టర్‌కు చేసిన విన్నపాన్ని గుర్తించి కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడిని పిలిచి వెంటనే అర్హులైన వారికి మాత్రమే దళితబంధు, గృహలక్ష్మి చెందే విదంగా స్వయంగా గ్రామానికి వచ్చి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచినట్లు తెలిపారు. అర్హులకు న్యాయం జరుగుతుందని బావిస్తున్నామని వారు తెలిపారు.

# ముద్రరుణాలు మంజూరి చేయాలని వినతి

నెల్లికుదురు, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)



మండలంలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ముద్రరుణాలు మంజూరి చేయాలని కోరుతూ స్థానిక ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్ సిఐటియు ఆశ్వర్యంలో వినతి పత్రం అందచేసినట్లు సంఘం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మండలంలో అనేక మంది నిరుద్యోగులు కుటుంబ పోషణకై చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని, రోజురోజుకు పెరుగుతున్న ధరలకు కుటుంబ పోషన ఇబ్బందిగా మారుతున్న క్రమంలో ముద్రరుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లం ఎల్లయ్య, వీరెంకులు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు సంఘటనల్లో ఆవు,ఎద్దు మృతి

నర్సింహులపేట, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త)

వేర్వేరు సంఘటనల్లో మండలంలోని ఫకీరతండా పరిధిలోని బొడ్డితండాలో ఆవు, ఎద్దు మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..ఆకేరువాగు దాటుతుండగా తండాకు చెందిన భూక్య లింగన్న ఎద్దు సోమవారం మృతిచెందింది. అదే విదంగా మండలంలోని లోక్యా తండా గ్రామపంచాయతీ శివారు పాండ్యతండాకు చెందిన గుగులోతు బాలుకు చెందిన ఆవును వ్యవసాయి బావివద్ద గుంజకు కట్టేసి వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో కట్టేసిన తాడు మెడకు చుట్టుకుని మృతిచెందినట్లు తెలిపారు. మృతి చెంది వాటి విలువ సుమారు ఒక్కోటికి రూ.60వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాదితులు కోరుతున్నారు.



# నవరాత్రి ఉత్సవాలకు గణపయ్యలు సిద్ధం

**గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు కొలువు దీరేందుకు మార్కెట్‌లో గణపయ్య విగ్రహాలు సిద్ధమయ్యాయి. ఊరు వాడ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే గణేష్ ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు యువత సిద్ధమవుతన్నారు. ఈనెల 19న వినాయకచవితి పర్వదినం రోజు గణపయ్యలను ఉత్సవ మండపాల్లో ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు పాటు పూజలు జరిపి చివరిరోజు నిమజ్జన వేడుక నిర్వహించనున్నారు. అయితే ఈ ఉత్సవాల నిర్వహణకు ఒకవైపు వాటిని నిర్వహించే వారు అన్నిరకాలుగా సిద్ధమవుతుండగా మార్కెట్‌లోకి గణపయ్య రంగు రంగుల విగ్రహాలు మార్కెట్‌లో వెలిసాయి. ఇప్పటి నుండే విగ్రహాలను బుక్ చేసుకుంటేగాని వినాయకచవితి రోజుకు మండపాలకు చేరవు. ఈ క్రమంలో గూడూరులో కూడా గణపయ్య విగ్రహాలు అమ్మకాలకు సిద్ధం చేసి ఉంచారు. మొత్తానికి ఉత్సవాల కొరకు గణపయ్య విగ్రహాలు అందుబాటులోకి వచ్చాయి.






# అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి

**కొత్తగూడ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కొత్తగూడ సెక్టార్ ఏడబ్ల్యూటీఎస్ టీచర్లు గూడూరు సిఐటీయూ రాష్ట్ర నాయకురాలు తిరుపతమ్మ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఏటీడబ్ల్యూఓ కార్యాలయం వద్ద బైటాయిచి నిరసనలు తెలుపుతున్నా కొత్తగూడ 2 కంగాల స్వరూప, కొత్తగూడ 3 బూరుగు గుంపు సమ్మక్క, గుండం స్వరూప, తిమ్మాపూర్ స్వరూప, వేలుబెల్లి 2 లత, చెరువుముందు తండా వనిత, బత్తులపల్లి ముత్తమ్మ, కార్లాయి సారమ్మ, గోపాలపురం భారతి మైలారం శాంతమ్మ, గాంధీనగర్ అరుణ, పొగుళ్ళపల్లి లక్ష్మి, లడాయిగడ్డ జయలక్ష్మి, వేలుబెల్లి 1 స్వప్న, కిష్టాపురం వీరకుమారి, ఈశ్వరగూడెం వీరభద్రమ్మ, పూణ్యాతండా యాకమ్మ, ఔతిగూడెం పద్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 వేల జీతం పెంచి మమ్ములను ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్డ్ తీసుకున్నవారికి పింఛన్ సగం ఇవ్వకుండా పూర్తిగా వర్తింజేయాలని డిమాండ్ చేశారు.



## గుడుంబా తయారిదారులకు చర్యలు తప్పవు



**కొత్తగూడ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

గుడుంబా తయారిదారులకు చట్టరిత్యా చర్యలు తప్పవని అబ్కారిశాఖ సీఐ బిక్షపతి అన్నారు. సోమవారం మండలం లోని చెరువుముందు తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి, 20 లీటర్ల గుడుంబా, 50 లీటర్ల బెల్లం పానకం ను ద్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా తయారు చేయడం మానుకోవాలని సూచించారు. గుడుంబా వలన కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని అన్నారు. అనంతరం గుడుంబా తయారిదారులకు తహశీల్దార్ ఏదుట బైండోవర్ చేశారు. ఆయన వెంట సిబ్బంది బుచ్చయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమరులను స్మరించుకోవాలి

**కొత్తగూడ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

అటవీ అమరులను స్మరించుకోవాలని రేంజర్ వజహత్ అన్నారు. మండల కేంద్రంలో అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని వారికి నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అంకిత భావంతో అటవీ సంరక్షణలో భాగంగా అమరులైన అటవీశాఖ అధికారులను స్మరించుకోవాలని అన్నారు. అటవీ రక్షణే వారికి ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజర్ చైతన్య, సెక్షన్ అధికారులు రాజేష్, పద్మారావు, కరుణ, బీట్ అధికారులు బిక్కు, వేణు, సూరయ్య, లక్ష్మినర్సు, వసంతరాణి, చాణిక్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**మంగపేట సెప్టెంబర్11, ప్రభాతవార్త**

ములుగు జిల్లాకు బిఆర శ్రీస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియామకమైన తర్వాత మొట మొదటి సారిగా మంగపేట మండలానికి వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని సోమవారం మంగపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ కోరారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణబాబు, జెడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మంగళవారం మంగపేట మండలంలో పర్యటించనున్నారని ఆయన పర్యటనకు అబిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కుడుముల నారాయణ కోరారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేత ం దిశగా అధిష్టానం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు నియామకమైన తర్వాత మొట్ట మొదటి సారి మంగపేట మండలానికి వస్తున్న సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజా కార క్రమాల్లో పాల్గొంటారని వస్తున్నారని కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. మొదటగా ఉదయం 10గంటలకు కమలాపురం నుండి గంపోనిగూడెం, మంగపేట, భోరునర్సాపురం, కొత్తపేట, తిమ్మంపేట, మల్లూరు దేవస్థానం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తల సమావేశం ఉంటుందని మంగపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసిఎస్ చైర్మెన్, డైరెక్టర్‌లు, మండల గ్రామ కోఆర్డినేటర్‌లు, అన్ని గ్రామాల అధ్యక్షులు, మండల గ్రామ మహిళా అధ్యక్షులు తదితరులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఇంచార్జి ఎంపీడిఓగా సుదర్శన్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

**మంగపేట సెప్టెంబర్11, ప్రభాతవార్త**

మంగపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సూపరెండెంట్‌గా పని చేస్తున్న ఆలేటి సుదర్శన్‌ను నియమించినట్లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 1వ తేది నుండి ప్రస్తుత ఎంపీడిఓ అనారోగ్యంతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, మండల పరిషత్ కార్యాలయం పర్యవేక్షకులు ఆలేటి సుదర్శన్‌కు మండల పరిషత్ అధికారిగా పూర్తి అదనపు భాధ్యతల నిర్వాహనకై ఆయనను నియమించారు. ఈమేరకు ఆయన భాధ్యతలు చేపట్టారు.

## మృతురాలి కుటుంబానికి సాయం



**గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చె ందిన రంగు తరుణిక ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు సోమవారం పరామర్శించారు. బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్ ద్వారా అందిన ఆర్థికసాయం మొత్తాన్ని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, కరుణాకర్, సైదులు, అనిల్, రవి, హరీష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో అటవీశాఖ అమరులకు నివాళులు

**గూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

అటవీశాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గూడూరు అటవీశాఖ కార్యాలయంలో అటవీ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు విధినిర్వహణలో అసువులు బాసిన అటవీ అధికారులు, సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అటవీ సంరక్షణకు కృషి చేసి అమరులైన వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి వారికి గృహలక్ష్మీ పథకం అమలు చేయాలి

### లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘు

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘు ములుగు నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం అమలు చే యాలని, లబ్ది దారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెడ్పి చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ వారికే గృహలక్ష్మీ పథకం యొక్క జాబితాను తయారు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ సభల ద్వారా నిరుపేదలను గుర్తించి అర్హులైన వారందరికీ పార్టీలకు అతీయుతంగా అందజేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. గృహలక్ష్మీ పథకం ఎంపికలో అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖలీల్ ఖాన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అయూబ్‌ఖాన్, గుడ్ల దేవేందర్, వావిలాల నర్సింహా రావు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, యలగందుల మాధవ్, అక్బర్, నాగేశ్వరరావు, నరేంధర్, రియాజుద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తా లేని ఏఈఓ.. ఆందోళన చేపట్టిన రైతులు





చెన్నారావుపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అందుబాటులో ఉండాల్సిన ఏఈఓ పత్తాలేకుండా పోవడంతో పంట నష్టపరిహారం చెక్కుల కోసం రైతన్నలు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సోమవారం నెలకొంది. గత మార్చి నెలలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఒక ఎకరం చొప్పున రూపాయలు 10 వేలు పంట నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేసింది. ఇట్టి చెక్కులు ఇటీవల ఎమ్మెల్యే పెద్ది చేతుల మీదుగా పంపిణీ చేశారు. కాగా పంట నష్టపరిహారం మంజూరులో వ్యవసాయ అధికారుల తప్పిద మూలంగా ఎంతో మంది రైతులకు అన్యాయం జరిగింది. దీనిపై గతంలోనే రైతులు ఆందోళన చేపట్టారు. పత్తాలేని ఏఈఓ కాగా అమీనాబాద్ రెవెన్యూ క్లస్టర్ పరిధిలో పని చేస్తున్న ఏఈఓ సంపత్ గత వారం రోజులుగా కనిపించడం లేదంటూ రైతులు పేర్కొంటున్నారు. మొత్తం 2260 మంది రైతులకు గాను రూపాయలు 2 కోట్ల 60 లక్షలు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం సుమారు 1000 మంది రైతులకు చెక్కులు అందించారు. మిగతా రైతులు చెక్కుల కోసం రైతు వేదిక వద్దకు వచ్చి వెళ్తున్నారు. మరి కొంతమంది న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నారు. రైతులు ఆందోళన కాగా పలు గ్రామాల రైతులు సోమవారం రైతు వేదిక వద్దకు తరలిరాగా ఏఈఓ లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. నిత్యం ఇలా ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో వాహనాలు నిలిచిపోయాయి అధికారులకు వ్యతిరేకంగా వారు నినాదాలు ఇచ్చారు విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడ చేరుకొని వారికి నచ్చజెప్పి ఆందోళన విరమించారు.

# టెట్ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 15(శుక్రవారం) నాడు జరిగే టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ (టెట్) నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది సెంటర్లు ఏర్పాటు చేసినట్లు, 110మంది ఇన్విజిలేటర్లు, హాల్ సూపరింటెండెంట్లు 30మంది, చీఫ్ సూపరింటెండెంట్గా 11మంది జిల్లా అధికారులు, 11మంది డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ ఆఫీసర్లుగా ఇద్దరు, ఫ్లయింగ్‌స్క్వాడ్ ఒకరిని నియమించినట్లు తెలిపారు. 15వ తేదీ ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే పరీక్షలకు 2258మంది హాజరవుతారని, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 2085మందితో మొత్తం జిల్లా వ్యాప్తంగా 4343 మంది హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. టెట్ పరీక్షలకు సంబంధించి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన సందేహాల నివృత్తికోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ సెంటర్ 63040 62768 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా సమస్యలు, సందేహాలు ఉంటే ఈ నెంబర్‌కు కాల్‌చేయాలని ఆయన సూచించారు. పరీక్షలు జరుగు ప్రదేశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఆంక్షలు విధించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# జిల్లాస్థాయి అవార్డులను వరించిన రాంపూర్,రుద్రగూడెం,కన్నారావుపేట గ్రామాలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 సంవత్సరం జిల్లాస్థాయి అవార్డును మండలంలోని రాంపూర్, రుద్రగూడెం, కన్నారావుపేట గ్రామాలు వరించాయి. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్, రుద్రగూడెం సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్ రెడ్డి, కన్నారావుపేట సర్పంచ్ నిర్మల రవీందర్ రెడ్డిలు అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డుకి ఎంపికైన గ్రామాలను రాష్ట్రస్థాయిలో ఎంపిక కోసం పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాంఖడే, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆయా సర్పంచ్‌లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తమ గ్రామాలు అవార్డుకు ఎంపిక కావడంపై సర్పంచులు స్థానిక పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సుహాసిని, జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన ఎస్. అంజయ్య తమ భూమిని అక్రమంగా దొంగసంతకాల ద్వారా పట్టా చేసుకున్నారని పట్టాను రద్దుచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. తరిగొప్పుల మండలం వాచ్యతండా సోమ్లాతండా, నాన్యతండాలకు చెందిన ప్రజలు తమ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని దరఖాస్తు చేశారు. రఘునాథపల్లి మండలం




సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పెంటపురి యాదవరెడ్డి, అశ్వరావుపల్లి, పగిడిచెరువు రిజర్వాయర్లు ముంపుకు గురైన నష్టపరిహారంకు సంబంధించి మిగిలిన డబ్బులు ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామానికిచెందిన బందారం భాస్కర్, శివకుమార్ కిరణ్‌కుమార్, విశాల్ తదితరులు పట్టేదార్ పాసు పుస్తకంలో భూమిని నమోదు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రానికి చెందిన గబ్బెట కవిత, తనకు వందశాతం మూగ చెవిటి అంగవైకల్యం ఉన్నందున ఉపాధి కల్పించాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. నర్మెట మండలం బొమ్మకూరు గ్రామానికిచెందిన పండుగ లక్ష్మీ తనకుమారులు తనను పట్టించుకోవడం లేదని తనకు న్యాయం చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి ఉన్నతపాఠశాలకు సంబంధించి జీవశాస్త్రం బోధించే టీచర్ లేనందున గత సంవత్సరం నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, ఉపాధ్యాయ నియామకం గురించి చిల్పూర్ విద్యాధికారికి, జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినా ఈరోజు వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అందుకే ప్రజావాణిలో శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన యువకుడు ఎస్.కె.పాషా అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం తదితర సమసయలపై అధికశాతం 45రెవెన్యూశాఖకు సంబంధించినవి, మూడు మున్సిపల్, ఒకటి టీఎస్‌వెల్ఫేర్, రెండు సివిల్‌సప్లయ్, ఒకటి ఎంప్లాయిమెంట్, రెండు డీపీవో, మూడు ఎస్సీకార్పొరేషన్, రెండు డీఈవో, ఒకటి ఇరిగేషన్ శాఖలకు సంబంధించి మొత్తం 67దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో అనిల్‌కుమార్, డీపీవో రంగాచారి, ఎల్క్ట్రిసిటి ఎస్సీ వేణుమాధవ్, డీపీవో వినోద్‌కుమార్, సీపీవో ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు కలెక్టర్ పరిపాలన అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ప్రజలు ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకున్న ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి ప్రజలనుండి వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. మహబాద్ మండలం జమాండ్లపెల్లికి చెందిన కాలసాని మంగమ్మ తన భర్త పేరుపై ఉన్న 4.17గుంటల భూమి విషయంలో పెద్దమనుషుల సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇవ్వవల్సిన నగదును ఇవ్వకుండా తన కుమారులు మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్‌కు వినతి అందచేయడంతోపాటు పలు విదాలైన (128) పిర్యాదులకు సంబందించిన కేసులను సత్వరమే పరిష్కరించే దిశలో అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రమాదేవి, జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయ ఏర్పాటు ద్వారా పిఆర్ ఇంజనీరింగ్ పనులు సులభతరం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### సకాలంలో పంచియతీరాజ్ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా మరింత పర్యవేక్షణ

### పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో నూతన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాలు ఏర్పాటు ద్వారా ఇంజనీరింగ్ పనులు సులభతరంగా పూర్తవుతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లాకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన డివిజన్ క్వాలిటీ కంట్రోల్ సబ్‌డివిజన్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ దీపేష్, డిఈలు సాయిలు, శేషగిరి, వెంకటేశ్వర్లు, ఆత్మారాం, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.